VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి, నల్గొండ : సోమవారం 17.08.2026

సంపుటి : 09 సంచిక : 69 , పెజీలు : 12 , వెల:రూ . 5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRAPRADESH

www.velthuru.com



హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 16:

హైదరాబాద్‌లోని JRC కన్వెన్షన్‌లో సినీ నటుడు, నిర్మాత శ్రీ బండ్ల గణేష్ కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

# వితంతు,ఒంటరి మహిళ లకు పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి





2లో..

- పలువురు వితంతువు లు ,ఒంటరి మహిళ లకు పింఛన్ లు అందించిన ముఖ్యమంత్రి..
- పీసీసీ అధ్యక్షుడిగా సమ్మక్క సారక్క ఆశీర్వాదంతో ములుగు నుంచే పాదయాత్ర మొదలు పెట్టాం
- రాష్ట్ర నలుమూలలా ప్రతీ గూడేనికి, పల్లెకు వెళ్లి సమస్యలు తెలుసుకుని భరోసా ఇచ్చాం
- ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చింది
- అక్కగా సీతక్క మీ సమస్యల్ని పరిష్కరిస్తోంది
- మేడారం సమ్మక్క సారక్క ప్రాంగణాన్ని అద్భుతంగా అభివృద్ధి చేశాం
- ఆడబిడ్డలు, పేదలు, నిరుద్యోగుల విషయంలో ఈ ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతోంది
- మల్లూరు నరసింహా స్వామి దేవాలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తా



## డ్రగ్స్, మానవ అక్రమ రవాణ నిరోధంలో ఎస్ఎస్ బి సేవలు భేష్

- విపత్తులోనూ ఎస్ఎస్ బి సేవలు ప్రశంసనీయం
- ఆధునిక టెక్నాలజీతో సరిహద్దు భద్రతకు ఎస్ఎస్ బి ప్రాధాన్యం
- జవాన్ల సంక్షేమానికి మోదీ ప్రభుత్వం పెద్ద పీట
- జవాన్ల, కుటుంబాలకు సౌకర్యాలు కల్పిస్తే సమర్థవంతంగా దేశ సేవ చేసే అవకాశం
- జవాన్ల కుటుంబ సభ్యుల విద్య, వైద్య సౌకర్యాలపై దృష్టి
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు

2

## 2027 జనాభా లెక్కల్లో OBC/SEBCల సమగ్ర గణనకు ప్రత్యేక కేటగిరీ ఏర్పాటు చేయాలి

- ప్రధాని నరేంద్ర మోదీకి మంత్రి పొన్నం ప్రభాకర్ లేఖ



11

హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 16:

2027 జనాభా లెక్కల్లో ఇతర వెనుకబడిన తరగతులు (OBC), సామాజికంగా మరియు విద్యాపరంగా వెనుకబడిన తరగతులు (SEBC) జనాభాను శాస్త్రీయంగా, పారదర్శకంగా నమోదు చేసేలా కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు.

ఈ మేరకు ప్రధానమంత్రికి రాసిన లేఖలో OBC/SEBC వర్గాల కులగణనకు సంబంధించి పలు కీలక సూచనలు చేశారు.

## మేడారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలిసిన బుచ్చమ్మ...



11

హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 16:

- తనకు ఇల్లు నిర్మించి ఇవ్వాలని సీఎంని కోరిన బుచ్చమ్మ
- ఇల్లు నిర్మించి ఇస్తానని హామీ ఇచ్చిన సీఎం..
- ఇల్లు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు ఇచ్చిన ముఖ్యమంత్రి.



హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 16:

80 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని లోక్ భవన్ లో గవర్నర్‌గా శ్రీ శివప్రతాప్ శుక్లా గారిని హైదరాబాద్ ఇంచార్జి మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గారు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నేడు డాక్టర్ ఎంసిఆర్ టిమ్స్ ప్రారంభం

- ప్రభుత్వ ఆస్పత్రి.. కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు
- కార్పొరేట్ ఆస్పత్రులకు ధీటుగా టిమ్స్ సనత్‌నగర్
- 1,082 పడకలు.. అందులో 300 ఐసీయూ బెడ్స్
- 31 మేజర్ ఆపరేషన్ థియేటర్లు
- 1–2 నిమిషాల్లో పరీక్షల నమూనాల తరలింపు
- 75 శాతం నీటి పొదుపుతో గ్రీన్ ఆస్పత్రి

హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 16:



సామాన్య ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం సనత్‌నగర్ లో నిర్మించిన ప్రతిష్ఠాత్మక డాక్టర్ మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (డిఆర్ ఎం సీ ఆర్ టిమ్స్) ను ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి సోమవారం ప్రారంభించ నున్నారు. ప్రభుత్వ వైద్యరంగంలో అత్యాధునిక సౌకర్యాలతో కార్పొరేట్ ఆస్పత్రులకు ధీటుగా టిమ్స్ సనత్‌నగర్ రూపుదిద్దుకుంది. ▶ మిగతా 11లో

## ప్రజా సమస్యల పరిష్కారానికి ఆగస్టు 19న 'ప్రజలతో ముఖాముఖి'

- ప్రజలు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపు



2

హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 16:

ప్రజా పాలనలో భాగంగా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరి ష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టే ఉద్దేశంతో రాష్ట్ర షెడ్యూల్ కులాల అభివృద్ధి, గిరిజన సంక్షేమం, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత శాఖల మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో 'ప్రజలతో ముఖాముఖి' కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

## పెట్రోల్, డీజిల్ ఆటోలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చేందుకు తెలంగాణ ఆటో రిక్షా ఎలక్ట్రిక్ మార్పిడి పథకం

**CURE ప్రాంతంలో 18,766 ఆటోలకు ప్రయోజనం**

- రెట్రోఫిట్మెంట్ లేదా కొత్త ఎలక్ట్రిక్ ఆటో కొనుగోలుకు రూ.1.50 లక్షల వరకు ఆర్థిక సహాయం
- పథకానికి రూ.200 కోట్ల బడ్జెట్ కేటాయింపు
- కాలుష్య నియంత్రణతో పాటు ఆటో డ్రైవర్ల ఇంధన వ్యయాన్ని తగ్గించడమే లక్ష్యం
- రవాణా శాఖ మంత్రి



2

పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 16:

హైదరాబాద్ నగరాన్ని స్వచ్ఛమైన, సుస్థిరమైన, పర్యావరణహిత ప్రజా రవాణా నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## అటల్ జీ సేవలు చిరస్మరణీయం....

**వాజ్ పేయ్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి**



నిర్మల్ వెలుతురు ఆగస్టు 16:

భారతరత్న, మాజీ ప్రధానమంత్రి, భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు దివంగత శ్రీ అటల్ బిహారీ వాజ్ పేయి గారి 8వ వర్ధంతి సందర్భంగా ఆదివారం రోజున బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఘన నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అటల్ జీ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించి, ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు.అటల్ జీ ఒక రాజనీతిజ్ఞుడు మాత్రమే కాదు, ఒక కవి, ఒక దార్శనికుడు. పోఖ్రాన్ అణు పరీక్ష, సర్వ శిక్షా అభియాన్ వంటి ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలతో భారతదేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన మహనీయుడని కొనియాడారు. ఆయన చూపిన సుపరిపాలన మార్గం ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకం అని తెలిపారు. ▶ మిగతా 2లో

## మాజీ ప్రధాని, భారత రత్న అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి సందర్భంగా ఇంజాపూర్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ ఘన నివాళి

హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 16:

- అసమాన దేశభక్తికి నిలువెత్తు నిదర్శనం అటల్ బిహారీ వాజ్ పేయి
- దేశంలోని అత్యుతన్న రాజనీతిజ్ఞుల్లో అగ్రగామి వాజ్ పేయి
- 60 ఏళ్ల రాజకీయ జీవితంలో అజాత శత్రువుగా పేరుగాంచిన మహానేత. మురికి కూపంలా మారిన రాజకీయాల్లో వికసించిన 'కమలం' వాజ్ పేయిజీ
- పొరుగు దేశానికి శాంతి హస్తం అందిస్తూనే.. సమరాంగణంలోనూ సత్తా చాటిన అపర చాణక్యుడు
- ఐక్యరాజ్య సమితిలో హిందీలో మాట్లాడి.. దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన 'భారత రత్నం'
- నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం వాజ్ పేయి
- జీవిత సర్వస్వాన్ని దేశానికే అంకితం చేసిన



అరుదైన రాజకీయ నేత అటల్

- నెహ్రూ మొదలు దేశ ప్రతిపక్ష నాయకుల నుంచి సైతం తన వ్యక్తిత్వంతో ప్రశంసలుం దుకున్న అద్భుతమైన వక్త
- ప్రభుత్వం పడి పోతుందని తెలిసినా ప్రలోభాలకు తెరదీయకుండా తృణప్రాయంగా ప్రధాని పదవిని వదిలేసిన మహానేత వాజ్ పేయి

పోఖ్రాన్‌లో అణుపరీక్షలను నిర్వహించి భారత్ సత్తాను చాటిన ధైర్యశాలి వాజ్ పేయి

వాజ్ పేయి దేశభక్తి, నిజాయితీ, ధీరత్వం భారతీయులందరికీ స్ఫూర్తిదాయకం

## సినీ నిర్మాత బండ్ల గణేష్ కుమార్తె వివాహ వేడుకకు హాజరైన ముఖ్యమంత్రి, టీపీసీసీ అధ్యక్షులు



హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 16:

సినీ నిర్మాత బండ్ల గణేష్ కుమార్తె వివాహ వేడుకకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.వివాహ వేడుకలో నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి, కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, సినీ మరియు రాజకీయ రంగాలకు చెందిన నాయకులు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

# అటల్ జీ సేవలు చిరస్మరణీయం....

(మొదటి పేజీ తరువాయి)

ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, తక్కల రమణ రెడ్డి, ముత్యం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, పట్టణ బీజేపీ నాయకులు కందుల హరీష్, పొడెల్లి గణేష్, డి శ్రీనివాస్, తో పాటు బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్, మానవ అక్రమ రవాణ నిరోధంలో ఎస్ఎస్ బి సేవలు భేష్

- **రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో ఎస్ఎస్ బీ జవాన్ల నూతన నివాస భవనాలను ప్రారంభించిన కేంద్ర మంత్రి**

**ఇబ్రహీంపట్నం వెలుతురు ఆగస్టు 16:**

దేశ సరిహద్దుల్లో క్లిష్ట పరిస్థితుల్లో మాదక ద్రవ్యాలు, ఆయుధాలు, మానవ అక్రమ రవాణా, అక్రమ వలసలు, నకిలీ కరెన్సీ, వన్యప్రాణులకు సంబంధించిన నేరాలు, ఇతర వ్యవస్థీకృత నేరాలను సమర్థవంతంగా అడ్డుకుంటున్న ఘనత సశస్త్ర సీమా బల్ (SSB) దేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఆధునిక సాంకేతికతను ఉపయోగించడం, ఆధునిక పద్ధతుల్లో సరిహద్దు నిర్వహణను ఎస్ఎస్ బి ముఖ్యమైన ప్రాధాన్యతల్లో చేర్చుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈరోజు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం సమీపంలో 50 ఎకరాల విస్తీర్ణంలో సశస్త్ర సీమా బల్ నూతనంగా నిర్మించిన 48 జవాన్ల నివాస భవనాలను కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రారంభించారు. అధికారులతో కలిసి నూతనంగా నిర్మించిన గ్రుహ సముదాయాలను పరిశీలించారు. జవాన్లకు అందిస్తున్న సౌకర్యాలను, సంక్షేమ కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కేంద్ర మంత్రితోపాటు సశస్త్ర సీమా బల్ డైరెక్టర్ జనరల్ సంజయ్ సింఘాల్, సీనియర్ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఎస్ బీ జవాన్లను ఉద్దేశించి కేంద్ర మంత్రి చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు... ఈ రోజు సశస్త్ర సీమా బల్ కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్‌లోని ఇబ్రహీంపట్నం ప్రాంగణంలో నిర్మించిన 48 ప్రత్యేక కుటుంబ నివాస గృహాలను ప్రారంభించడం సంతోషంగా ఉంది. ఈ నివాస గృహాల నిర్మాణాన్ని విజయవంతంగా పూర్తి చేయడంలో కృషి చేసిన అధికారులు, ఇంజినీర్లు, నిర్మాణ సంస్థలు, ఇతర సిబ్బంది అందరికీ ప్రత్యేకంగా నా అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ 48 ప్రత్యేక కుటుంబ నివాస గృహాలు కేవలం భవనాలు మాత్రమే కావు. మన కేంద్ర సాయుధ పోలీసు బలగాల జవాన్లు, వారి కుటుంబాల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత, నిబద్ధతకు ఇవి ప్రతీక. దేశ సరిహద్దుల్లో నిలబడి దేశ భద్రతను కాపాడే జవాన్ కుటుంబం సురక్షితంగా, గౌరవంగా, సౌకర్యవంతంగా జీవించేలా చూడటం ప్రభుత్వం, సంస్థ బాధ్యత. జవాన్‌కు తన కుటుంబ భద్రత, సౌకర్యాల గురించి ఆందోళన లేకపోతే, అతను సరిహద్దు భద్రత, దేశ సేవపై పూర్తి దృష్టి పెట్టగలడు. అందుకే కేంద్ర సాయుధ పోలీసు బలగాల సిబ్బంది సంక్షేమం, వారికి మెరుగైన నివాస సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వం ముఖ్యమైన ప్రాధాన్యతల్లో ఒకటిగా ఉంది. జవాన్లకు తగిన నివాస సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోంది. ఈ రోజు ప్రారంభిస్తున్న 48 నివాస గృహాలు కూడా ఆ ప్రయత్నంలో ఒక ముఖ్యమైన భాగం.

బహిరంగ సరిహద్దుల్లోని క్లిష్ట పరిస్థితుల్లో మాదక ద్రవ్యాలు, ఆయుధాలు, మానవ అక్రమ రవాణా, అక్రమ వలసలు, నకిలీ కరెన్సీ, వన్యప్రాణులకు సంబంధించిన నేరాలు, ఇతర వ్యవస్థీకృత నేరాలను సమర్థవంతంగా అడ్డుకుంటున్న SSB జవాన్లపై భారత ప్రభుత్వానికి ఎంతో గర్వంగా ఉంది. సశస్త్ర సీమా బల్ ఆధునిక సాంకేతికతను ఉపయోగించడం, ఆధునిక పద్ధతుల్లో సరిహద్దు నిర్వహణను తన ముఖ్యమైన ప్రాధాన్యతల్లో చేర్చుకోవడం నాకు సంతోషంగా ఉంది.సరిహద్దుల్లో నిఘా మరియు భద్రతను మరింత మెరుగుపరచడానికి డ్రోన్లు, సీసీటీవీ నిఘా వ్యవస్థలు, థర్మల్ ఇమేజర్లు, నైట్ విజన్ పరికరాలు, GPS ఆధారిత గస్తీ, సురక్షిత డిజిటల్ కమ్యూనికేషన్ వ్యవస్థ, GIS ఆధారిత ప్రణాళిక వంటి ఆధునిక సాంకేతికతలను ఉపయోగిస్తున్నారు. సశస్త్ర సీమా బల్‌లో 18 సహాయక, రక్షణ బృందాలు వివిధ అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు, అవసరమైనప్పుడు ప్రజలకు సహాయం చేసేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉండటం నాకు సంతోషంగా ఉంది.SSBలోని మొత్తం 18 సహాయక, రక్షణ బృందాలను, అలాగే విపత్తుల సమయంలో సేవలందిస్తున్న అన్ని సిబ్బందిని నేను అభినందిస్తున్నాను. భవిష్యత్తులో కూడా ఈ బృందాలు ఇదే అప్రమత్తత, సేవాభావం మరియు మానవతా దృక్పథంతో దేశ ప్రజలకు సేవ చేస్తాయని ఆశిస్తున్నాను. ప్రభుత్వం అందిస్తున్న వనరులను మన జవాన్ల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి ఉపయోగిస్తున్నందుకు నాకు ఎంతో సంతోషంగా ఉంది.కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో, హోంమంత్రి మార్గదర్శకత్వంలో బలగాల ఆధునీకరణతో జవాన్ల సంక్షేమం, మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు పూర్తిగా కట్టుబడి ఉంది. సైనికుల కుటుంబాలకు మంచి వైద్య చికిత్స, ఆధునిక గృహ వసతి, అలాగే వారి పిల్లలకు మంచి విద్య అందించేందుకు ఆధునిక పాఠశాలలు, క్రీడా పోటీలు నిర్వహించడంపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నాం. తద్వారా అన్ని అర్ధసైనిక బలగాలు మానసికంగా బలంగా ఉండి, మంచి సామర్థ్యంతో సమర్థవంతంగా విధులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నాం.

# పెట్రోల్, డీజిల్ ఆటోలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చేందుకు తెలంగాణ ఆటో...

(మొదటి పేజీ తరువాయి)



తెలంగాణ రైజింగ్ విజన్–2047కు అనుగుణంగా "తెలంగాణ ఆటో రిక్షా ఎలక్ట్రిక్ మార్పిడి పథకం–2026" రూపకల్పనకు ఇటీవల రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని వెల్లడించారు.తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (CURE) ప్రాంతంలో ప్రస్తుతం పెట్రోల్, డీజిల్‌తో నడుస్తున్న ఆటో రిక్షాలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చడం లేదా కొత్త ఎలక్ట్రిక్ ఆటో రిక్షాలతో భర్తీ చేయడం ద్వారా పట్టణ ప్రజా రవాణాను నెట్–జీరో కార్బన్ ఉద్గారాల దిశగా తీసుకెళ్లడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.పట్టణ ప్రాంతాల్లో ప్రయాణికులకు చివరి మైలు రవాణాలో ఆటో రిక్షాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, అయితే పెట్రోల్, డీజిల్ వాహనాల వినియోగం కారణంగా వాయు కాలుష్యం, శబ్ద కాలుష్యం పెరగడంతో పాటు ఇంధన ధరల పెరుగుదల ఆటో డ్రైవర్లపై ఆర్థిక భారాన్ని పెంచుతోందని పేర్కొన్నారు.

ఈ సమస్యలకు పరిష్కారంగా CURE ప్రాంతంలోని అర్హత కలిగిన అన్ని ICE ఆటో రిక్షాలను దశలవారీగా ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చేందుకు ప్రభుత్వం సమగ్ర పథకాన్ని రూపొందిస్తోందని మంత్రి వెల్లడించారు.

18,766 ఆటోలు పథకం పరిధిలోకి

రవాణా శాఖ అధికారిక డేటాబేస్ ప్రకారం CURE ప్రాంతంలో చెల్లుబాటు అయ్యే రిజిస్ట్రేషన్‌తో క్రియాశీలంగా ఉన్న 18,766 అర్హత కలిగిన ICE ఆటో రిక్షాలు ఉన్నాయని మంత్రి తెలిపారు.

డీజిల్ ఆటోలు – 11,254
పెట్రోల్ ఆటోలు – 7,512
మొత్తం అర్హత కలిగిన ఆటోలు – 18,766

అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి తన అవసరానికి అనుగుణంగా రెండు మార్గాల్లో ఒకదాన్ని ఎంచుకునే అవకాశం ఉంటుందని మంత్రి వివరించారు.

అంశం–A: ప్రస్తుత ఆటోకు ఎలక్ట్రిక్ రెట్రోఫిట్మెంట్

తమ ప్రస్తుత ఆటో రిక్షా చాసిస్‌ను కొనసాగించాలనుకునే లబ్ధిదారులు AIS–123 ఆమోదించిన ఎలక్ట్రిక్ కిట్ ద్వారా తమ వాహనాన్ని ఎలక్ట్రిక్‌గా మార్చుకోవచ్చు.

ఈ విధానంలో కిట్ ఖర్చు, ఇన్‌స్టాలేషన్ మరియు ప్రామాణిక ఫిట్మెంట్ ఉపకరణాల ఖర్చుతో కలిపి రూ.1.50 లక్షల వరకు లేదా వాస్తవ వ్యయం – ఈ రెండింటిలో ఏది తక్కువైతే ఆ మొత్తాన్ని ప్రభుత్వం ఆర్థిక సహాయంగా అందిస్తుంది.

ఎంపానెల్ చేసిన విక్రేతల ద్వారా అమర్చే ఫిక్స్‌డ్ బ్యాటరీ కిట్ లేదా అవసరమైనప్పుడు తొలగించి తిరిగి అమర్చుకునే స్వాపబుల్ బ్యాటరీ కిట్‌లలో లబ్ధిదారులు తమకు అనుకూలమైన ఎంపిక చేసుకోవచ్చు.

అంశం–B: కొత్త ఎలక్ట్రిక్ ఆటోతో పూర్తిస్థాయి మార్పు

తమ పాత పెట్రోల్ లేదా డీజిల్ ఆటోను పూర్తిగా అప్పగించి కొత్త ఎలక్ట్రిక్ ఆటో రిక్షా కొనుగోలు చేయాలనుకునే లబ్ధిదారులకు కూడా ప్రభుత్వం అవకాశం కల్పిస్తుంది.ఫ్యాక్టరీలో తయారైన, టైప్ అప్రూవ్డ్ ఎలక్ట్రిక్ ప్యాసింజర్ త్రీ వీలర్ (L5M) కొనుగోలుకు రూ.1.50 లక్షల స్థిర సబ్సిడీ అందించబడుతుంది.ఎంపిక చేసిన మోడల్ తుది ఆన్‌రోడ్ ధర నుంచి సబ్సిడీ మొత్తాన్ని ఎంపానెల్ చేసిన డీలర్ ముందుగానే తగ్గించి లబ్ధిదారుడికి వాహనాన్ని అందించే విధంగా పథకాన్ని అమలు చేయనున్నట్లు మంత్రి తెలిపారు.

**రూ.200 కోట్లతో పథకం**

ఈ పథకం అమలుకు ప్రభుత్వం రూ.200 కోట్ల బడ్జెట్ కేటాయింపును ప్రతిపాదించింది. పథకం CURE ప్రాంతంలోని వాహన యజమానులందరికీ వారి సామాజిక వర్గంతో సంబంధం లేకుండా సమానంగా వర్తించనున్నందున, వివిధ సంక్షేమ శాఖల నుంచి నిధులను సమకూర్చే విధంగా ప్రభుత్వం నిర్ణయించింది.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల నుంచి రూ.50 కోట్ల చొప్పున మొత్తం రూ.200 కోట్లు సమకూర్చే విధంగా ప్రతిపాదన రూపొందించారు.

**మూడంచెల పర్యవేక్షణ వ్యవస్థ**

పథకం పారదర్శకంగా, సమర్థవంతంగా అమలు అయ్యేలా మూడు స్థాయిల్లో సంస్థాగత యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది.

### రాష్ట్రస్థాయి స్టీరింగ్ కమిటీ (SLSC):

రోడ్లు–భవనాలు మరియు రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అధ్యక్షతన ఈ కమిటీ పనిచేస్తుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల కార్యదర్శులు సభ్యులుగా, రవాణా శాఖ కమిషనర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు.

### పథకం అమలు కమిటీ (SIC):

రవాణా శాఖ కమిషనర్ అధ్యక్షతన, జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్లు, CURE ప్రాంతంలోని డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్లు, నామినేట్ చేసిన సంక్షేమ అధికారులు సభ్యులుగా ఉంటారు. జేటీసీ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు.

### జిల్లా మంజూరు కమిటీ (DSC):

సంబంధిత జిల్లాల కలెక్టర్లు అధ్యక్షతన, జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్, జిల్లా రవాణా అధికారి తదితరులు సభ్యులుగా ఉంటారు. ఆర్టీవోలు, జిల్లా సంక్షేమ అధికారులు సభ్యులుగా, డీటీవో కన్వీనర్‌గా వ్యవహరిస్తారు.

**కాలుష్య నియంత్రణతో పాటు డ్రైవర్లకు ఆర్థిక ప్రయోజనం**

CURE ప్రాంతంలో ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా హైదరాబాద్ నగరంలో పెట్రోల్, డీజిల్‌తో నడిచే ఆటోలను పెద్ద ఎత్తున ఎలక్ట్రిక్ ఆటోలుగా మార్చేందుకు వీలవుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.ఎలక్ట్రిక్ ఆటోల వినియోగం ద్వారా వాయు, శబ్ద కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించడంతో పాటు, రోజురోజుకూ పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ఖర్చు నుంచి ఆటో డ్రైవర్లు, యజమానులకు ఉపశమనం కల్పించవచ్చని తెలిపారు.

"తెలంగాణ రైజింగ్ విజన్–2047కు అనుగుణంగా పర్యావరణ పరిరక్షణ, సుస్థిర పట్టణ అభివృద్ధి, ఆటో డ్రైవర్ల ఆర్థిక ప్రయోజనాలను సమన్వయం చేస్తూ ఈ పథకాన్ని రూపొందిస్తున్నాం. హైదరాబాద్‌ను స్వచ్ఛమైన గాలి, సుస్థిర ప్రజా రవాణా దిశగా తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యం" అని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ఆగస్టు 19న 'ప్రజలతో ముఖాముఖి'

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 19న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లోని ఇందిరా భవన్‌లో ఈ కార్యక్రమం జరగనుంది.ఈ సందర్భంగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, గిరిజన సంక్షేమం, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సంక్షేమం, సాధికారతకు సంబంధించిన తమ సమస్యలను ప్రజలు మంత్రికి నేరుగా వివరించవచ్చు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు, విద్య, ఉపాధి, సామాజిక భద్రత, ప్రభుత్వ సహాయం తదితర అంశాలకు సంబంధించిన వినతులను కూడా సమర్పించవచ్చు.ప్రజల నుంచి వచ్చే వినతులను స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేస్తూ సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి అడ్లూరి తెలిపారు.

### కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి: మంత్రి అడ్లూరి పిలుపు

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ఏర్పాటు చేస్తున్న 'ప్రజలతో ముఖాముఖి' కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు.

తమ సమస్యలు, వినతులు, సంక్షేమ పథకాలకు సంబంధించిన అభ్యర్థనలను నేరుగా తన దృష్టికి తీసుకువచ్చి, పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేలా అవకాశం కల్పిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

సంబంధిత సమస్యలతో ఉన్న ప్రజలు నిర్ణీత సమయంలో గాంధీ భవన్‌లోని ఇందిరా భవన్‌కు హాజరై కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు.

కార్యక్రమ వివరాలు:
తేదీ: 19-08-2026
సమయం: ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు
వేదిక: ఇందిరా భవన్, గాంధీ భవన్, హైదరాబాద్
కార్యక్రమం: 'ప్రజలతో ముఖాముఖి'

# వితంతు,ఒంటరి మహిళ లకు పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి

- **జంపన్న వాగును నూటికి నూరుశాతం అభివృద్ధి చేస్తాం**
- **ఆదివాసీ బిడ్డలు కష్టానికి మారుపేరు**
- **ఆ కష్టాలు తీరాలంటే ఈ ప్రాంతానికి సాగునీరు రావాలి**

**ములుగు జిల్లా వెలుతురు ఆగస్టు 16:**

ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మీరు అండగా ఉండండి.. మన రాష్ట్రాన్ని మనమే బాగు చేసుకుందాం.. మన సమస్యల్ని మనమే పరిష్కరించుకుందాం. ములుగు కొత్త కలెక్టరేట్ సముదాయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.మేడారం లో సమ్మక్క సారలమ్మ గద్దెలను దర్శించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. కార్యక్రమంలో పాల్గొన్న పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,సీతక్క,అడ్లూరి లక్ష్మణ్,ఎంపీ లు వేం నరేందర్ రెడ్డి బిచ్కుంద నుంచి మేడారం చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, కడియం కావ్య, బలరాం నాయక్, విప్ రామచంద్ర నాయక్, ఎంఎల్ ఏ లు కడియం శ్రీహరి,గండ్ర సత్యనారాయణ రావు, నాయని రాజేందర్ రెడ్డి, కోరం కనకయ్య,పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు,జారే ఆదినారాయణ,మురళి నాయక్.

**పరకాలలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**శంకుస్థాపనల వివరాలు:**

రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కు శంకుస్థాపన. రూ.82 కోట్లతో పరకాల మున్సిపాలిటీలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన. రూ.65 కోట్లతో పరకాల నుంచి ఎర్రగట్టు గుట్ట వరకు నాలుగు లేన్ల రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన. రూ.45.15 కోట్లతో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ (ATC) నిర్మాణానికి శంకుస్థాపన. రూ.32.17 కోట్ల అంచనా వ్యయంతో దామెర మండలం ల్యాదేళ్లలో పరకాల ఇందిరా మహిళా డెయిరీ ప్లాంట్ కు శంకుస్థాపన. రూ.10 కోట్ల అంచనా వ్యయంతో అక్కంపేట గ్రామంలో అభివృద్ధి ప్రణాళిక పనులకు శంకుస్థాపన. రూ.5 కోట్లతో శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన. ఆత్మకూర్ లో టౌన్ షిప్ అండర్ ల్యాండ్ పూలింగ్ స్కీమ్ కు శంకుస్థాపన. రూ.3 కోట్లతో పరకాల పట్టణంలో 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన. రూ.1.10 కోట్లతో విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయానికి శంకుస్థాపన

**ప్రాంభోత్సవాల వివరాలు:**

పరకాలలో రూ.35 కోట్లతో నిర్మించిన 100 పడకల ఏరియా ఆసుపత్రి ప్రారంభం,ఆత్మకూర్ లో రూ.1 కోటితో నిర్మించిన అధునాతన SPM సెంటర్ ప్రారంభం .పరకాలలో రూ.5 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం ప్రారంభం.వరంగల్ జిల్లాకు ఒక గొప్ప చరిత్ర, చైతన్యం ఉంది

- **పాలకుల అణచివేతకు గురైన ప్రతీ సందర్భంలో వరంగల్ జిల్లా చైతన్యాన్ని ప్రదర్శించింది కదా**
- **తమకు ఎదురు లేదన్నవాళ్లని మట్టికరిపించిన చరిత్ర ఈ గడ్డది**
- **పాలకుర్తిలో మా యశస్విని రాజకీయ కొండను బద్దలు కొట్టింది**
- **పరకాలలో ప్రజా పాలన ప్రగతి బాట బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

ఇచ్చిన మాట తప్పకూడదని రోజుకు 18 గంటలు పనిచేస్తున్నాం

కాళేశ్వరం కూలేశ్వరమైనా ప్రాజెక్టులను నింపి రైతులు అత్యధిక పంటలు పండించేలా చర్యలు తీసుకున్నాం.ఈ 32 నెలల్లో ధాన్యం కొనుగోలు చేసి 90 వేల కోట్లు రైతులకు చెల్లించాం.రైతు భరోసా, రైతు రుణమాఫీ చేసి రైతును రాజును చేయాలని ప్రయత్నిస్తున్నాం.రెండున్నరేళ్లలో రైతుల కోసం లక్ష కోట్లు ఖర్చు చేశాం.

రైతులు పండించిన సన్న ధాన్యానికి బోనస్ అందించిన మాట వాస్తవం కాదా?

మా ప్రభుత్వంలో ఇద్దరు ఆడబిడ్డలను మంత్రులుగా చేశాం సున్నా వడ్డీ రుణాలకు గత ప్రభుత్వం గుండు సున్నా పెట్టింది

కానీ మా ప్రభుత్వం సున్నా వడ్డీ రుణాలు అందించింది.

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకున్నాం

యూనిఫాం కట్టు పనిని మహిళా స్వయం సంఘాలకు అప్పగించాం

సోలార్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు జరుపుకునేలా ప్రోత్సహించాం





రక్తం పంచుకున్న సోదరికి సాయం చేయాల్సి వస్తుందని ఇంటి నుంచి బయటికి గెంటేసిన చరిత్ర కేటీఆర్ ది, కొడుకుకు బుద్ధి చెప్పాల్సిన కన్న తండ్రి కళ్లున్న ధ్రుతరాష్టుడిలా మారిపోయాడు .కానీ మీ సోదరుడు ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరను సారెగా పెట్టి గౌరవించుకుంటున్నాడు .పదేళ్లు ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగులను బలి తీసుకున్నారు.ప్రజా ప్రభుత్వంలో 72 వేల ప్రభుత్వ ఉద్యోగాల నియామకం పూర్తి చేశాం .

పోలీస్ ఉద్యోగ నియామకాలకు నోటిఫికేషన్లు ఇచ్చాం.నిరుద్యోగుల భవిష్యత్ కోసమే వయసు సడలించాం .నిరుద్యోగులు రాజకీయ పట్టీలు మాయ మాటలకు మోసపోవద్దు .ప్రతీ ఆరునెలలకు ఉద్యోగ ఖాళీలను గుర్తించి భర్తీ చేస్తాం .ఉద్యోగాలు భర్తీ చేసే బాధ్యత మాది.. పరీక్షలకు సిద్ధం కావాల్సిన బాధ్యత మీది. ఆనాడు అధికారం అనుభవించారు .. ప్రతిపక్షంలో కార్యకర్తల రక్తాన్ని ప్రైవేటు ఆసుపత్రులకు అమ్ముకుంటున్న రక్తపిపాసులు.రైతులు, ఆడబిడ్డలు, నిరుద్యోగుల కోసమే మన ప్రభుత్వం పనిచేస్తుంది .సెప్టెంబరులో శాసనసభ సమావేశాలు నిర్వహిస్తాం .ఆనాడు కెసీఆర్ ముఖ్యమంత్రి అయితే ఆయన కొడుకు కేటీఆర్, అల్లుడు హరీష్ ను మంత్రులను చేసుకుండు .కానీ నేను ముఖ్యమంత్రి కాగానే మా



సీతక్క, కొండా సురేఖను మంత్రులను చేశా.కెసీఆర్ ముఖ్యమంత్రి అయితే ఎర్రబెల్లి దయాకర్ రావుకు మంత్రి పదవి ఇచ్చిండు.నేను ముఖ్యమంత్రి అయ్యాక .మా అడ్లూరి లక్ష్మణ్ కు మంత్రి పదవి ఇచ్చా

కెసీఆర్ ముఖ్యమంత్రి అయితే ఆయన బిడ్డను ఎంపీని చేసుకుండు, ఓడిపోతే ఎమ్మెల్సీ ఇచ్చిండు

నేను మా కావ్యను ఎంపీగా , యశస్వినిని ఎమ్మెల్యే గా చేశా

కెసీఆర్ ముఖ్యమంత్రి అయితే సడ్డకుని కొడుకు సంతోష్ రావుని ఎంపీని చేసుకుండు

నేను మిత్ర ధర్మంగా వేం నరేందర్ రెడ్డికి రాజ్యసభ ఇచ్చా

కెసీఆర్ ముఖ్యమంత్రి అయితే వినోద్ రావును ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ గా చేసుకుండు

నేను ఉద్యమ కారుడు కోదండరాం కు ఎమ్మెల్సీ పదవి ఇచ్చా

కెసీఆర్ ముఖ్యమంత్రి అయితే ఆయన కొడుకు కేటీఆర్ ను వర్కింగ్ ప్రెసిడెంట్ చేసుకున్నాడు

నేను మహేష్ గౌడ్ ను పీసీసీ అధ్యక్షుడిగా చేశా

కేసీఆర్ ముఖ్యమంత్రి అయితే ఆయన కుటుంబానికే లాభం

ప్రజా పాలనతో ప్రజలకు లాభం ఎవరు ముఖ్యమంత్రి అయితే ఎవరికి లాభం అయిందో లెక్కలతో చెప్పడానికి సిద్ధంగా ఉన్నాం

2029 లో రెట్టింపు మెజారిటీతో ఇక్కడి ఎమ్మెల్యేలను గెలిపించాలి

మాది సామాన్యుల కోసం పనిచేసే ప్రభుత్వం మాది..

మీ కోసం ఎంతైనా కష్టపడుతా.. మీ సమస్యలను పరిష్కరిస్తా

మీ ఆశీర్వాదం ఉన్నత కాలం వెయ్యి మంది కేసీఆర్ లు వచ్చినా వెంట్రుక కూడా పీకలేరు

# సాంస్కృతిక వారసత్వాన్ని భావితరాలకు అందించాలి: మంత్రి జూపల్లి

**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 16:**

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల స్ఫూర్తితో దేశ సమగ్రత, ఐక్యత, అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తోందని, వివిధ భాషలు, సంస్కృతులు, సంప్రదాయాలు, కళారూపాలే దేశ ప్రత్యేకతకు నిదర్శనమని పేర్కొన్నారు.

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో, తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నిర్వహించిన 'సాంస్కృతిక సంబరాలు–2026 (హైదరాబాద్ జిందాబాద్)' కార్యక్రమానికి మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరై మాట్లాడారు.

తెలంగాణకు గొప్ప చరిత్ర, ఘనమైన వారసత్వం, సుసంపన్నమైన సంస్కృతి ఉందని మంత్రి అన్నారు. బతుకమ్మ, బోనాలు, సమ్మక్క–సారలమ్మ జాతర వంటి పండుగలు తెలంగాణ ప్రజల జీవన విధానంతో ముడిపడి ఉన్నాయని తెలిపారు. పేరిణి శివతాండవం, ఒగ్గుడోలు, గుస్సాడి, చిందు యక్షగానం వంటి జానపద కళారూపాలు రాష్ట్ర సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటుతున్నాయని పేర్కొన్నారు.

కళారూపాలను గత వైభవంగా మాత్రమే కాకుండా భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. కళాకారులకు ప్రోత్సాహం అందించడంతో పాటు యువతలో సాంస్కృతిక ఆసక్తిని పెంపొందించాలని సూచించారు.

హైదరాబాద్‌కు ప్రత్యేకమైన సమ్మిళిత సంస్కృతి ఉందని, వివిధ భాషలు, మతాలు, ప్రాంతాలకు చెందిన ప్రజలు తరతరాలుగా కలిసి జీవిస్తున్న నగరమని అన్నారు. చార్మినార్, గోల్కొండ కోట, కుతుబ్‌షాహీ సమాధులు నగర చారిత్రక వైభవానికి ప్రతీకలని పేర్కొన్నారు. హైదరాబాద్ కళలు, సాహిత్యం, సంగీతం, వంటకాలు, పండుగలు, వారసత్వ సంపద నగరానికి ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాయని చెప్పారు.

### సామాజిక రుగ్మతలపై చైతన్యం అవసరం

సమాజంలో పెరుగుతున్న రుగ్మతలపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. కార్పొరేట్ విద్య, వైద్యం ప్రభావం, సామాజిక అనుకరణ పేరుతో పెరుగుతున్న హంగులు, ఆర్భాటాలు, యువతలో వ్యసనాలు, డ్రగ్స్ వినియోగం, నేరాలు వంటి అంశాలపై సామాజిక చైతన్యం అవసరమని పేర్కొన్నారు.

సాంస్కృతిక కార్యక్రమాలు కేవలం వినోదానికే పరిమితం కాకుండా సమాజంలో చైతన్యం, బాధ్యత, విలువలను పెంపొందించేలా ఉండాలని మంత్రి ఆకాంక్షించారు. సామాజిక సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలకు కళలు, సాహిత్యం, మీడియా, సాంస్కృతిక సంస్థలు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

ఇలాంటి సాంస్కృతిక ఉత్సవాలు కళాకారులకు వేదిక కల్పించడంతో పాటు మన సంస్కృతిని ప్రజలకు మరింత చేరువ చేస్తాయని మంత్రి అన్నారు. కార్యక్రమాన్ని నిర్వహించిన హైదరాబాద్ జిందాబాద్ సిటిజన్స్ ఫోరంను అభినందించారు. పాల్గొన్న కళాకారులు, సాంస్కృతిక సంస్థలు, నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.













కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జులకంటి రంగారెడ్డి, రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డా. ఏనుగు నరసింహారెడ్డి, జాతీయ అవార్డు గ్రహీత చొక్కాపు వెంకటరమణ, టీజీఎస్ఆర్టీసీ డివిజనల్ మేనేజర్ జి.ఆర్. కిరణ్‌రెడ్డి, సోషల్ ఇంజనీర్ చించులి రాజీవ్‌కుమార్, పర్యావరణవేత్త డా. జయసూర్య, కళాకారులు, సాహితీవేత్తలు, సాంస్కృతిక రంగ ప్రముఖులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులు, పారదర్శక, డిజిటల్ ప్రజా పంపిణీ వ్యవస్థ వైపు మరో ముందడుగు – మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్

**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 16, 2026:**

తెలంగాణ ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబానికి ఆహార భద్రతను కల్పించడంతో పాటు, సంక్షేమ ప్రయోజనాలను పారదర్శకంగా, సమర్థవంతంగా, సకాలంలో అందించేందుకు కట్టుబడి ఉందని గౌరవనీయులైన మైనారిటీస్ వెల్ఫేర్ & పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్ తెలిపారు.హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ కొమురం భీమ్ ఆదివాసీ భవన్‌లో ఈరోజు నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్ మాట్లాడుతూ, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రజా పంపిణీ వ్యవస్థను ఆధునీకరించడంలో, లబ్ధిదారులకు ప్రభుత్వ సేవలను మరింత సులభతరం చేయడంలో ఒక ముఖ్యమైన ముందడుగు అని అన్నారు.కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా లబ్ధిదారులు తమ రేషన్ కార్డు వివరాలను సులభంగా వెంట తీసుకెళ్లి, అవసరమైన సమయంలో వినియోగించుకోవచ్చని తెలిపారు. పాత రేషన్ పుస్తకాలతో ఎదురయ్యే ఇబ్బందులను డిజిటలైజేషన్ ద్వారా తగ్గించవచ్చని పేర్కొన్నారు.ప్రజా సంక్షేమం పట్ల దూరదృష్టి, నిబద్ధతతో పనిచేస్తున్న గౌరవనీయ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారికి మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి విద్యారంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ, సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత సమర్థవంతంగా అందించేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నారని అన్నారు."కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తోంది. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ ప్రయోజనాలు నేరుగా, పారదర్శకంగా, ఎలాంటి అనవసర ఇబ్బందులు లేకుండా చేరాలి," అని మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్ అన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్నబియ్యం పంపిణీ తదితర సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. ఇప్పటికే పలు పథకాలు అమలులో ఉండగా, మిగిలిన హామీలను కూడా దశలవారీగా అమలు చేసేందుకు ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు.ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయడం, రేషన్ కార్డుల పరిధిని విస్తరించడం, నాణ్యమైన సన్నబియ్యం అందించేందుకు చర్యలు తీసుకుంటున్న పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి కృషిని మంత్రి అభినందించారు.తన చిన్ననాటి అనుభవాలను గుర్తుచేసుకున్న మంత్రి, గతంలో రేషన్ సరుకులు పొందడంలో, పాత రేషన్ పుస్తకాలను నిర్వహించడంలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారని తెలిపారు."ఈరోజు సాంకేతికతతో పరిస్థితి మారింది. లబ్ధిదారులు జేబులో లేదా పర్సులో సులభంగా పెట్టుకునే స్మార్ట్ కార్డును పొందుతున్నారు. ఈ ప్రక్రియ మరింత సులభంగా, పారదర్శకంగా మారుతోంది," అని మంత్రి అన్నారు.







అర్హులైన కుటుంబాలకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి ఇతర సంక్షేమ ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు.అదేవిధంగా, లబ్ధిదారులకు సాధ్యమైనంత వరకు వారు నివసిస్తున్న ప్రాంతాలకు సమీపంలోనే గృహ వసతి కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. గతంలో కొంతమంది లబ్ధిదారులకు వారి నివాస ప్రాంతాలకు దూరంగా ఇళ్లు కేటాయించడం వల్ల ఉపాధి అవకాశాలు, కుటుంబ సంబంధాలపై ప్రభావం పడేదని మంత్రి పేర్కొన్నారు."కొత్త విధానంలో అర్హులైన లబ్ధిదారులు నివసించే ప్రాంతాల్లోనే అందుబాటులో ఉన్న స్థలాలను గుర్తించి, వారికి స్థానికంగానే గృహాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

ఇందుకోసం క్షేత్రస్థాయిలో సర్వేలు కూడా నిర్వహిస్తున్నాము," అని మంత్రి తెలిపారు.సంక్షేమ కార్యక్రమాల అమలులో కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్, ప్రభుత్వ అధికారులు, పౌర సరఫరాల శాఖ అధికారులు మరియు క్షేత్రస్థాయి సిబ్బందిని మంత్రి అభినందించారు.తల్లిదండ్రులు తమ పిల్లల విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వ పాఠశాలలు మరియు రెసిడెన్షియల్ విద్యా సంస్థలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు."మన పిల్లల భవిష్యత్తుకు విద్యే అత్యంత ముఖ్యమైన పెట్టుబడి. ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా చూసుకోవాలి. ప్రభుత్వం అందిస్తున్న విద్యా అవకాశాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాను," అని మంత్రి అన్నారు.మైనారిటీలు మరియు ఇతర వర్గాలకు సంబంధించిన నిజమైన సమస్యలు ప్రభుత్వం దృష్టికి వచ్చినప్పుడు, ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటుందని మంత్రి హామీ ఇచ్చారు."ప్రతి అర్హుడైన పౌరుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చూడటమే మా ప్రధాన ప్రాధాన్యత. ప్రజల సమస్యలను వింటూ, వాటిని అర్థం చేసుకుని, పరిష్కారాల కోసం నిరంతరం కృషి చేస్తాము," అని మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్ అన్నారు.లబ్ధిదారులు స్మార్ట్ రేషన్ కార్డులు మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. కార్యక్రమానికి హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు మరియు మీడియా ప్రతినిధులకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ కోదండరాం, ఎమ్మెల్సీ మీర్జా రహ్మత్ బేగ్, AIMIM ఎమ్మెల్యేలు మీర్ జుల్ఫికార్ అలీ, కౌసర్ మొహియుద్దీన్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, శ్రీనగర్ కాలనీ ఎమ్మెల్యే గణేష్ పాల్గొన్నారు.సీనియర్ అధికారుల్లో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక అల, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) జితేందర్ రెడ్డి, సికింద్రాబాద్ ఆర్డీఓ సాయిరాం, చీఫ్ రేషనింగ్ ఆఫీసర్ రాజి రెడ్డి, జిల్లా సివిల్ సప్లైస్ అధికారి శ్రీనివాస్, అలాగే ACSOs, పౌర సరఫరాల శాఖ అధికారులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కుల గణనలో బీసీల వివరాలు చేర్చాలి

- **కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్**
- **గాంధీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 16:**

దేశవ్యాప్తంగా నిర్వహించనున్న జనగణనలో బీసీల కుల గణనను సమగ్రంగా చేపట్టాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీల పట్ల కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి నిజమైన చిత్తశుద్ధి ఉంటే, ఏప్రిల్ 1, 2025న ప్రకటించిన విధంగా కుల గణనలో బీసీల వివరాలను తప్పనిసరిగా చేర్చాలని కోరారు.గాంధీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. బీసీ అని చెప్పుకునే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గత 12 సంవత్సరాల్లో దేశంలోని బీసీల సంక్షేమం కోసం చేసిన ఒక్క కార్యక్రమం ఏమిటో సూటిగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బలహీన వర్గాల కోసం కేంద్ర ప్రభుత్వం చేసిన ఒక ముఖ్యమైన కార్యక్రమాన్ని అయినా వెల్లడించాలని ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన జనగణన ప్రశ్నావళిలో బీసీలకు సంబంధించిన వివరాలను సమగ్రంగా సేకరించే అంశం లేకపోవడం తీవ్రంగా ఆక్షేపణీయమన్నారు. మొదట 32 ప్రశ్నలతో ఇళ్ల సర్వే నిర్వహించిన సమయంలో 13వ ప్రశ్నలో ఎస్సీ, ఎస్టీ వివరాలు సేకరించినప్పటికీ బీసీలకు సంబంధించిన ప్రశ్న లేకపోయిందని తెలిపారు. రెండో దశలో కేటగిరీల వారీగా వివరాలు సేకరిస్తామని కేంద్రం హామీ ఇచ్చిందని గుర్తుచేశారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హైదరాబాద్ వచ్చిన సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి జనగణన దరఖాస్తు నమూనాను ప్రధానమంత్రికి వివరించి, బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని స్వయంగా వివరించినట్లు మంత్రి తెలిపారు. అప్పుడు రెండో దశలో పూర్తి స్థాయిలో సమాచారాన్ని సేకరిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, తాజాగా విడుదల చేసిన 40 ప్రశ్నల్లో కూడా ఓబీసీ అనే పదాన్ని స్పష్టంగా పేర్కొనకపోవడం దురదృష్టకరమన్నారు."40 ప్రశ్నల్లో ఓబీసీ అనే పదం లేకపోవడం తీవ్ర అభ్యంతరకరం" అని మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇప్పటికైనా జనగణన ప్రశ్నావళిని సవరించి బీసీలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని సేకరించాలని డిమాండ్ చేశారు.

### బీసీల సంఖ్య తెలిస్తేనే సామాజిక న్యాయం

దేశంలో బీసీలు ఎంతమంది ఉన్నారు, వారి సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితి ఏమిటి అనే ప్రామాణిక సమాచారం ఉంటేనే వారి అభివృద్ధికి అవసరమైన విధానాలు, సంక్షేమ కార్యక్రమాలు రూపొందించగలమని మంత్రి అన్నారు.రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని తొలగించాలంటే సుప్రీంకోర్టు ముందు ప్రామాణికమైన గణాంకాలను ఉంచాల్సిన అవసరం ఉందన్నారు. బీసీల జనాభా ఎంత ఉందో తెలియకుండా, వారి సామాజిక–ఆర్థిక పరిస్థితులపై శాస్త్రీయమైన గణాంకాలు లేకుండా రిజర్వేషన్లకు సంబంధించిన న్యాయపరమైన అడ్డంకులను అధిగమించడం సాధ్యం కాదని పేర్కొన్నారు.తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా శాస్త్రీయ పద్ధతిలో బీసీ కుల గణన నిర్వహించి, దాని ఆధారంగా ప్రామాణిక సమాచారాన్ని న్యాయస్థానం ముందు ఉంచిందని మంత్రి తెలిపారు. తెలంగాణలో చేపట్టిన కుల గణన తరహాలో దేశవ్యాప్తంగా కూడా సమగ్ర కుల గణన నిర్వహించాలని డిమాండ్ చేశారు.



### బీజేపీ తెలంగాణ నేతలు సమాధానం చెప్పాలి

బీసీల రిజర్వేషన్ల విషయంలో తెలంగాణ బీజేపీ నాయకత్వం తన వైఖరిని స్పష్టం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు బీసీల కుల గణనపై స్పష్టమైన సమాధానం ఇవ్వాలని కోరారు.

**"బీసీల ఓట్లు కావాలా? బీసీలకు సామాజిక న్యాయం కావాలా?" అని బీజేపీ నాయకులను మంత్రి ప్రశ్నించారు.**

తెలంగాణలో నిర్వహించిన సర్వే ఆధారంగా దేశవ్యాప్తంగా కుల గణన చేపడతామని బీజేపీ నాయకులు గతంలో చెప్పారని గుర్తుచేస్తూ.. ఇప్పుడు కేంద్రం విడుదల చేసిన 40 ప్రశ్నల్లో బీసీల వివరాలకు స్పష్టమైన ప్రాధాన్యత ఎందుకు ఇవ్వలేదో చెప్పాలని డిమాండ్ చేశారు.ఎవరికి ఉన్న హక్కులను తాము గుంజుకునే ప్రయత్నం చేయడం లేదని, దేశంలో ఏ వర్గం ఎంతమంది ఉన్నారో తెలుసుకోవడమే తమ డిమాండ్ అని మంత్రి స్పష్టం చేశారు.

### "జిత్నీ ఆబాదీ, ఉత్నీ హిస్సేదారీ"

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రతిపాదించిన "జిత్నీ ఆబాదీ, ఉత్నీ హిస్సేదారీ" నినాదం మేరకు జనాభా ప్రాతిపదికన సామాజిక న్యాయం అందించాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు.ఎవరు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి ఉన్నారో కచ్చితమైన లెక్కలు తెలిస్తేనే వారి అభివృద్ధి కోసం సమగ్ర ప్రణాళికలు రూపొందించగలమన్నారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత రిజర్వేషన్లపై ఉన్న పరిమితులను తొలగించి, జనాభా ప్రాతిపదికన సామాజిక న్యాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

### కేంద్రానికి లేఖ

బీసీల కుల గణన అంశంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి తాను లేఖ రాస్తున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 2025 ఏప్రిల్ 1న కేంద్రం ప్రకటించిన విధంగా దేశవ్యాప్తంగా నిర్వహించే కుల గణనలో బీసీల జనాభా వివరాలను తప్పనిసరిగా చేర్చాలని లేఖ ద్వారా డిమాండ్ చేయనున్నట్లు వెల్లడించారు.

"బీసీల పట్ల కేంద్ర ప్రభుత్వానికి నిజమైన చిత్తశుద్ధి ఉంటే.. ఇప్పటికైనా ప్రామాణికమైన లెక్కలు సేకరించాలి. గత 12 సంవత్సరాల్లో బీసీలకు చేయలేకపోయిన న్యాయాన్ని ఇప్పుడు అయినా చేయాలి" అని మంత్రి అన్నారు.

### రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా సామాజిక న్యాయం

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం, మహాత్మా జ్యోతిబా పూలే చూపిన సామాజిక న్యాయ మార్గంలో బలహీన వర్గాలకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని మంత్రి అన్నారు.దేశం స్వాతంత్ర్య వేడుకలు జరుపుకుంటున్న సమయంలో కూడా కుల, సామాజిక వివక్షకు సంబంధించిన ఘటనలు చోటుచేసుకోవడం బాధాకరమన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, రాజ్యాంగ విలువలను కాపాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా కుల గణన నిర్వహించి బీసీలతో పాటు అన్ని సామాజిక వర్గాల ప్రామాణిక జనాభా వివరాలను సేకరించాలని, 40 ప్రశ్నల్లో బలహీన వర్గాలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ మరోసారి డిమాండ్ చేశారు."ఎవరెంత ఉన్నారో తెలిస్తేనే వారికి తగిన వాటా, తగిన న్యాయం అందుతుంది. బీసీల కుల గణనపై కేంద్రం ఇక మొసలి కన్నీరు కార్చకుండా, ఆచరణలో సామాజిక న్యాయం చూపించాలి" అని మంత్రి స్పష్టం చేశారు.

# "వందేమాతరం" జాతీయ గేయాన్ని అవమానించడం సిగ్గుచేటు

80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సాక్షిగా సోనియా గాంధీ, కాంగ్రెస్ పార్టీ వందేమాతరం జాతీయ గేయాన్ని అవమానించడం సిగ్గుచేటని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దిరెడ్డి రవికిరణ్ మండిపడ్డారు. దేశ ప్రజలందరూ స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటూ, వందేమాతరం జాతీయ గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన శుభ సందర్భంలో పూర్తి వందేమాతర జాతీయ గేయాన్ని ఆలపిస్తూ స్వాతంత్ర సమరయోధుల్ని స్మరించుకుంటుంటే దానికి భిన్నంగా న్యూఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో జాతీయ గేయానికి అవమానం జరిగింది. కాంగ్రెస్ కార్యాలయంలో వందేమాతరం జాతీయగీతం ఆలపిస్తుంటే మధ్యలో సోనియా గాంధీ గారు వద్దంటూ, ఆపేయాలంటూ సైగలు చేయటం నిర్వాహకులని పిలిచి మందలించడం దేశం మొత్తం చూశారు. దేశానికి స్వాతంత్రం మేమే తెచ్చామని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ ఈ రకంగా వందేమాతరం జాతీయ గేయాన్ని అవమానించడం దేశ ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారని రవి కిరణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.నూతన చట్టం ఆధారంగా వందేమాతరం జాతీయ గేయాన్ని అవమానిస్తే మూడు సంవత్సరాల పాటు జైలు శిక్ష తప్పదని తెలిసినప్పటికీ ఈ రకంగా అడ్డుపడటం అవమానించడం పట్ల మీ ఉద్దేశం ఏంటని రవికిరణ్ నిలదీశారు.ప్రపంచంలో భారతీయుడు ఏ మూల విన్న ఏ పదం వింటే దేశభక్తి నరనరాల్లో ఉప్పొంగుతుందో అదే వందేమాతరం నినాదం. సోనియా గాంధీ కాంగ్రెస్ పార్టీకి స్వాతంత్ర సమరయోధులు పట్ల దేశ ప్రజల పట్ల ఏ మాత్రం గౌరవం మర్యాద మిగిలి ఉన్న తక్షణం క్షమాపణ చెప్పాలని రవికిరణ్ డిమాండ్ చేశారు.




పెద్దిరెడ్డి రవికిరణ్ బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆంధ్ర ప్రదేశ్

# ప్రాథమిక సవాళ్ల నుంచి ప్రధాన సమస్యల వరకూ...



ప్రధానమంత్రి శ్రీ మోదీ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగాల్లో స్పష్టమవుతున్న దేశ పరిణామం

గత దశాబ్దంలో భారత్ సాధించిన పురోగతి ప్రయాణ దూరాన్ని కొలిచేందుకు ఓ సులభమైన మార్గం: ప్రధానమంత్రి స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగాలు వినడమే అందుకు మనం చేయాల్సిన పని.

మోదీ ప్రభుత్వం ఏర్పాటైన తొలినాళ్లలో ఆయన ప్రసంగాలు వింటే మనం ఈ రోజు సాధారణమైనవిగా భావిస్తున్న మరుగుదొడ్లు, విద్యుత్, పేదరికం, రహదారులు, బ్యాంకు ఖాతాలు, ఎరువుల కొరత వంటి సమస్యల గురించే ఉండేవి. ప్రధానమంత్రి వాటిని ప్రస్తావించినప్పుడు, ఈ సమస్యలను త్వరగా పరిష్కరించాలన్న ఆత్రుత ఆయన స్వరంలో కనిపించేది. గాడితప్పిన వ్యవస్థను గాడిలోకి తేవడం, రిక్తహస్తాలతో ఎదురుచూస్తున్నవారి జీవితాల్లో వెలుగు నింపడం అన్నది పెద్ద సవాలే మరి!

ఏళ్లు గడిచేకొద్దీ, ఆయన వాడుతున్న పదజాలం కూడా మారడం మొదలైంది. ఆయన మాటలు... ప్రాథమిక సౌకర్యాల నుంచి ఆకాంక్షల వైపు, లోపాలను సరిచేయడం నుంచి సామర్థ్యాలను పెంపొందించడం వైపు, తక్షణ సమస్యల పరిష్కారం నుంచి దేశంలో పాత సమస్యలు మళ్లీ తలెత్తకుండా నిరోధించగల వ్యవస్థలను ఏర్పాటు చేయడం ద్వారా భారత్ రూపు కొత్తదనాన్ని సంతరించుకుంటున్నది.

అందుకేనేమో ఆయన స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగాల నిడివి, పరంపర వాటికవే ఒక ప్రత్యేకతను సంతరించుకున్నాయి.

ప్రధానమంత్రి పదవిలో ఉన్న వారికి క్షణం తీరిక ఉండదన్న సంగతి తెలిసిందే. కానీ, ఎర్రకోట నుంచి దేశ ప్రస్థానాన్ని వివరించడానికి ఎక్కువ సమయాన్ని కేటాయించడం చిన్న విషయమేం కాదు. ప్రతి యేడూ వచ్చే సాధారణ ప్రసంగాలు కావు ఇవి. రెండింటినీ కలిపి ఆలోచించండి. అభివృద్ధి పరంగా దేశంలో జరుగుతున్న మార్పులకు సంబంధించిన రికార్డులుగా మనకు కనిపిస్తాయి.

### 1. మరుగుదొడ్లు → సెమీకండక్టర్లు

2014 – మన తల్లులు, సోదరీమణుల ఆత్మగౌరవం కోసం కనీసం మనం మరుగుదొడ్లను ఏర్పాటు చేయలేమా?

2026 – నేటి డిజిటల్ ప్రపంచంలో, సాంకేతికతతో నడిచే ఈ యుగంలో చిప్ ప్రాముఖ్యత మనకు బాగా తెలుసు. ఎలక్ట్రానిక్ వస్తువులు, వైద్య పరికరాలు, లేదా రవాణా వ్యవస్థలు ఇలా ఏ రూపంలోనైనా చిప్‌లు ప్రతిచోటా అనివార్యం. చిప్‌లు లేకుండా ప్రపంచం మొత్తం వ్యవస్థ స్తంభించిపోయే స్థితికి చేరుకుంది. అందుకే, ఈ రంగంలో స్వయం–సమృద్ధి సాధించే దిశగా భారత్ తన సొంత సెమీకండక్టర్ తయారీ సామర్థ్యాన్ని ఏర్పాటు చేయడం ప్రారంభించింది.

### 2. గ్రామీణ రహదారులు → కృత్రిమ ఉపగ్రహాలు → మానవ సహిత అంతరిక్ష యాత్రలు → ఏఐ, క్వాంటం కంప్యూటింగ్*

2016 – మన దేశంలో గ్రామీణ రహదారులు ఒక శాశ్వత సమస్య. ప్రతి గ్రామీణ పౌరుడు పక్కా రోడ్ల కోసం ఆరాటపడతాడు.

2018 – మన శాస్త్రవేత్తలు ఒకేసారి 100కు పైగా కృత్రిమ ఉపగ్రహాలను ప్రయోగించి ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచారు.

2024 – చంద్రయాన్ మిషన్ విజయం తర్వాత మన పాఠశాలలు, కళాశాలల్లో విజ్ఞాన శాస్త్రం–సాంకేతికతల పట్ల కొత్త తరహా ఆసక్తిని నేను గమనించాను.

2025 – మనం అంతరిక్ష రంగంలో స్వయం–సమృద్ధ భారత్ గగన్‌యాన్ కోసం స్వయంగా సన్నాహాలు చేస్తున్నాం. మన సొంత అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించుకోవడానికీ కృషి చేస్తున్నాం.

2026 – ఇది ఏఐ, క్వాంటం టెక్నాలజీ, అంతరిక్షం, రోబోటిక్స్, డేటా సెంటర్ల యుగం. పూర్తిగా భిన్నమైన కొత్త రంగం నేడు ఆవిష్కృతమైంది. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు ప్రతి క్షణం మనకు సవాళ్లు విసురుతున్నాయి. అందువల్ల, మనం మన దేశాన్ని ప్రపంచానికి ఒక మార్కెట్‌గా మార్చడమే కాకుండా, ఆవిష్కరణలకూ కేంద్రంగా మారాలి.

### 3. పేదరిక నిర్మూలన పోరాటం

2014 – ప్రభుత్వ అధికారం లేకుండా, ఆయుధాలు లేకుండా, చివరికి వనరులూ లేకుండా భారత ప్రజలు ఇంత పెద్ద సామ్రాజ్యాన్ని నిర్మూలించగలిగినప్పుడు... మిత్రులారా, పేదరికాన్నీ నిర్మూలించడం తక్షణ అవసరం. మనం పేదరికాన్ని జయించలేమా? మనం పేదరికాన్ని ఓడించలేమా? నా 125 కోట్ల ప్రియమైన దేశవాసులారా, పేదరికాన్ని నిర్మూలించడానికి, దానిపై విజయం సాధించడానికి మనం సంకల్పం చెప్పుకుందాం.

2026 – అభివృద్ధి మారుమూల ప్రాంతాల్లోని చివరి వ్యక్తికీ చేరినప్పుడే అభివృద్ధి చెందిన భారత్ సంకల్పం నెరవేరుతుంది. 2014కు ముందు కేవలం 25 కోట్ల మందికి మాత్రమే సామాజిక భద్రత అందుబాటులో ఉంది. మేం ఒక దశాబ్దంలోనే 100 కోట్ల మంది దేశవాసులకు సామాజిక భద్రతా కవచాన్ని అందించాం.

### 4. మహిళల ఆత్మగౌరవం నుంచి మహిళల నేతృత్వంలో రిజర్వేషన్ వరకు

2014 – మనం 21వ శతాబ్దంలో జీవిస్తున్నాం. మన తల్లులు, సోదరీమణులు బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయాల్సి రావడం మనకు ఎప్పుడైనా బాధ కలిగించిందా? మహిళల ఆత్మగౌరవం మనందరి సమష్టి బాధ్యత కాదా? పల్లెటూళ్లలోని పేద మహిళలు రాత్రి కోసం ఎదురు చూస్తుంటారు. చీకటి పడే వరకూ వారు మలవిసర్జన కోసం బయటకు వెళ్లలేరు. మన తల్లులు, సోదరీమణుల ఆత్మగౌరవం కోసం మనం మరుగుదొడ్లు ఏర్పాటు చేయలేమా?

2018 – భారత సాయుధ దళాల షార్ట్ సర్వీస్ కమిషన్‌లో మహిళా అధికారుల నియామకానికి శాశ్వత కమిషన్ మంజూరు చేసిన విషయాన్ని నేను సగర్వంగా ప్రకటిస్తున్నాను.

2026 – మహిళల ఆత్మగౌరవాన్ని నిలబెట్టడానికి మనం ముందడుగు వేద్దాం. మన తల్లులు, సోదరీమణులు దేశంలో విధానాలను రూపొందించడంలో తమ వంతు సహకారం అందించేలా... వీలైనంత త్వరగా శాసనసభల్లో, లోక్‌సభలో వారికి 33 శాతం ప్రాతినిధ్యం లభించేలా చూద్దాం. ఇది తక్షణ అవసరం. ఈ ఉద్యమంలో పాలుపంచుకోవాలని నేను అన్ని రాజకీయ పార్టీలనూ మరోసారి కోరుతున్నాను.

### 5. రైతులకు అగ్రతాంబూలం

2014 – మన రైతులు ఎందుకు ఆత్మహత్యలు చేసుకుంటున్నారో దయచేసి చెప్పండి? ఒక రైతు వడ్డీ వ్యాపారి దగ్గర అప్పు తీసుకుంటాడు, కానీ దాన్ని తిరిగి చెల్లించలేడు. కూతురి పెళ్లి కోసం అప్పు తీసుకుంటాడు, కానీ దాన్నీ తిరిగి చెల్లించలేడు. అతను తన జీవితాంతం కష్టాలు అనుభవించాల్సి వస్తుంది. అందుకే అతను ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకుంటాడు. ఇలాంటి నిరుపేద రైతుల కుటుంబాలను ఎవరు ఆదుకుంటారు?

2018 – రైతులు పెట్టిన పెట్టుబడికి ఒకటిన్నర రెట్లు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) ఇవ్వాలని ఆర్థికవేత్తలు, రైతు సంఘాలు, రైతులు, రాజకీయ పార్టీలూ డిమాండ్ చేస్తూ వచ్చాయి. గతంలో ఈ విషయంపై సంవత్సరాల తరబడి చర్చ జరిగింది. ఫైళ్లు అటూ ఇటూ తిరిగాయి. కానీ చివరకు ఆ నిర్ణయం నిలిచిపోయింది. మేం సగర్వంగా ఆ నిర్ణయం తీసుకున్నాం. రైతులు పెట్టిన పెట్టుబడికి ఒకటిన్నర రెట్లు కనీస మద్దతు ధరను ఇవ్వాలనే సాహసోపేతమైన నిర్ణయం మేం తీసుకున్నాం.2025 – గతేడాది మన దేశ రైతులు ధాన్యం ఉత్పత్తిలో గత రికార్డులన్నింటినీ బద్దలు కొట్టారు. 4 లక్షల కోట్ల రూపాయల విలువైన వ్యవసాయ ఉత్పత్తులనూ వారు ఎగుమతి చేశారు.2026 – మన రైతులకు ఇప్పుడు ప్రపంచ మార్కెట్లు అందుబాటులోకి వచ్చాయి. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల (ఎఫ్‌టీఏల) వల్ల, మనం చాలా పెద్ద మార్కెట్‌ను అందుకోగలుగుతున్నాం. మన సాంప్రదాయిక వంటకాలు, చిరుధాన్యాలు, మసాలా దినుసులు, పండ్లు లేదా పువ్వులు ఏవైనా సరే... మనం పంట పొలాల నుంచి ఎగుమతి మార్కెట్ దాకా విస్తరించాలి. ఈ రోజు ఈ ఎఫ్‌టీఏ కారణంగా, మన రొయ్యల ఎగుమతికీ అవకాశాలు బాగా పెరిగాయి.

### 6. స్టార్టప్ ఇండియా

2015 – నేను అంకురసంస్థలకు ఊతమిస్తే... రాబోయే రోజుల్లో 'స్టార్టప్ ఇండియా', 'స్టాండ్–అప్ ఇండియా' సాకారమవుతాయని సంకల్పించుకున్నాను.

2016 – రాబోయే రోజుల్లో హిందుస్థాన్‌లో అంకురసంస్థలు ప్రారంభం కాని జిల్లా గానీ, మండలం గానీ ఉండకూడదు. అంకురసంస్థల రంగంలో ప్రపంచంలోనే భారత్ నంబర్ వన్ కావాలని కలలు కనలేమా? ఈ రోజు మనం ఆ స్థానంలో లేము.

2026 – మేం అంకురసంస్థల కోసం అనేక అవకాశాలను కల్పించాం. మేం అంకురసంస్థల రంగాన్నీ ప్రారంభించాం. సగటున 28 ఏళ్ల వయస్సు గల యువకుల నేతృత్వంలో భారత్‌లోని ప్రైవేటు అంకురసంస్థలు కృత్రిమ ఉపగ్రహాలు, రాకెట్‌లను ప్రయోగించడం, వారి తొలి ప్రయత్నంలోనే విజయం సాధించడం మీరు తప్పక చూసి ఉంటారు. వారు అద్భుతాలను సాధించారు.

### 7. తయారీ, సాంకేతిక రంగాల్లో స్వయం-సమృద్ధి

2014 – ...విద్యుత్ నుంచి ఎలక్ట్రానిక్స్ వరకు, 'రండి, భారత్‌లో తయారు చేద్దాం'... ఆటోమొబైల్స్ నుంచి వ్యవసాయ ఉత్పత్తుల విలువను పెంపొందించడం దాకా 'రండి, భారత్‌లో తయారు చేద్దాం'... కాగితం లేదా ప్లాస్టిక్ అయినా, 'రండి, భారత్‌లో తయారు చేద్దాం'... కృత్రిమ ఉపగ్రహమైనా లేదా జలాంతర్గామి అయినా 'రండి, భారత్‌లో తయారు చేద్దాం'.

2025 – ...ఈ సంవత్సరం చివరి నాటికి, భారత ప్రజలచే భారత్‌లో తయారైన 'మేడ్ ఇన్ ఇండియా' చిప్ మార్కెట్లో అందుబాటులోకి వస్తుంది. ఆపరేటింగ్ సిస్టమ్‌ల నుంచి సైబర్ సెక్యూరిటీ దాకా... డీప్ టెక్ నుంచి కృత్రిమ మేధ దాకా... ప్రతిదీ మన సొంతం కావాలి. దానిపై మన దేశ పౌరుల బలం కేంద్రీకృతమై ఉంది, వారి సామర్థ్యాల శక్తిని ప్రపంచానికి పరిచయం చేయాలి.2026 – మనం తయారీ రంగాన్ని గణనీయంగా అభివృద్ధి చేయాలి. ఉత్పత్తిని పెంచడంతో పాటు, చిన్న విడిభాగాల నుంచి భారీ ఉత్పత్తుల దాకా ప్రతిదీ మనం తయారు చేయాలి. ముడి సరుకు నుంచి తుది ఉత్పత్తి దాకా మొత్తం వ్యవస్థ మనదే కావాలి. దానితోనే మనం ముందుకు సాగాలి. మనకు విడి భాగాలతో పాటు పూర్తిస్థాయి తయారీ, పూర్తిస్థాయి ఉత్పత్తీ కావాలి. రూపకల్పన నుంచి తయారీ దాకా, ప్రపంచ సరుకు రవాణా వ్యవస్థలో భారత్ విశ్వసనీయ కేంద్రంగా ఆవిర్భవించాలి.

### 8. గ్రామాల విద్యుదీకరణ → అణు ఇంధన విస్తరణ

2015 – ఈ 18,500 గ్రామాలకు విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలు, విద్యుత్ సౌకర్యం అందించాలనే లక్ష్యం రాబోయే 1000 రోజుల్లో సాకారమవుతుంది.

2026 – ఇంధన భద్రత నేటి తక్షణ అవసరం. మేం ఈ దిశగా ఇప్పటికే అనేక బలమైన చర్యలు తీసుకున్నాం. ఇంధన భద్రతను నిర్ధారించడానికి అణు ఇంధనం ఒక ప్రధాన మార్గం. పార్లమెంటులో 'శాంతి' చట్టాన్ని ఆమోదించడం ద్వారా, మేం ఒక కొత్త లక్ష్యాన్ని సాధించే మార్గం సుగమం చేశాం. 2047 నాటికి, 100 గిగావాట్ల అణు విద్యుత్ లక్ష్యం సాధించే దిశగా మేం కృషి చేస్తున్నాం. ఈ దశాబ్దంలోనే, ఐదు కొత్త అణు రియాక్టర్లను ప్రారంభించాలనే లక్ష్యాన్నీ మేం నిర్దేశించుకున్నాం.

### 9. ఇంటర్నెట్ కనెక్టివిటీ

2015 – దేశంలోని అన్ని గ్రామాలను బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీతో అనుసంధానించి, ప్రతి మారుమూల ప్రాంతంలోని గ్రామాల్లోనూ పాఠశాలలకు దూర విద్యను అందించగలిగితే... గ్రామాల్లోని పిల్లలు ఎంత నాణ్యమైన విద్యను పొందుతారో మీరు ఊహించవచ్చు.2024 – 2జీ కోసం మనం పోరాడవలసి వచ్చిన రోజులనూ మనం చూశాం. ప్రస్తుతం, మనం ఇప్పటికే 6జీ లక్ష్యాన్ని సాధించే దిశగా పనిచేస్తున్నాం. మన పురోగతితో తప్పకుండా మనం ప్రపంచాన్ని ఆశ్చర్యపరుస్తాం.

2026 – ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్య దాదాపు నాలుగు రెట్లు పెరిగింది. మంజూరైన పేటెంట్ల సంఖ్య నాలుగు రెట్లు పెరిగింది. డిజిటల్ లావాదేవీలూ 100 రెట్లు పెరిగాయి.

మేడ్–ఇన్–ఇండియా 6జీ ప్రపంచంలోని ప్రతి మూలకూ చేరేలా చూడటమే మన లక్ష్యం కావాలి. ఈ దిశగా మన ప్రయత్నాలనూ వేగవంతం చేయాలి. ఈ కృషి పట్ల మన నిబద్ధత ఏమాత్రం తగ్గకూడదు.

### 10. నక్సలిజం/వామపక్ష తీవ్రవాదం

2017 – వామపక్ష తీవ్రవాదాన్ని అరికట్టడంలో భద్రతా దళాలు చేస్తున్న ప్రయత్నాలను నేను ఎంతగానో అభినందిస్తున్నాను. ఈ కారణంగానే ఈ ప్రాంతాల నుంచి చాలా మంది యువకులు లొంగిపోయి జన జీవన స్రవంతిలో చేరారు.

2018 – వామపక్ష తీవ్రవాదం, మావోయిజం దేశాన్ని రక్తసిక్తం చేస్తున్నాయి. హింసాత్మక ఘటనలు, ప్రజలు ఇళ్లు వదిలి అడవుల్లో దాక్కోవడం నిత్యకృత్యంగా మారిపోయింది.

మన భద్రతా దళాల నిరంతర కృషి, అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభం, ప్రజలను జాతీయ ప్రధాన స్రవంతితో అనుసంధానించే ప్రయత్నాల వల్ల, 126 జిల్లాలను ప్రభావితం చేసిన వామపక్ష తీవ్రవాద ప్రభావం ఇప్పుడు 90 జిల్లాలకు తగ్గింది.

2025 – ఒకప్పుడు 125కు పైగా జిల్లాల్లో నక్సలిజం పాతుకుపోయింది. మన గిరిజన ప్రాంతాలు, యువత మావోయిజం కోరల్లో చిక్కుకున్నారు. ఈ రోజు మనం ఆ సంఖ్యను 125కు పైగా జిల్లాల నుంచి కేవలం 20 జిల్లాలకి తగ్గించాం.


2026 – 2014లో మీరు మాకు సేవ చేసే అవకాశం ఇచ్చిన రోజునే... దేశాన్ని నక్సలిజం నుంచి విముక్తి చేయాలని మేం సంకల్పం తీసుకున్నాం. నక్సలైట్–మావోయిస్టు హింసకు ఇకపై చివరి శ్వాస తీసుకునే శక్తి కూడా లేదని చెప్పడానికి ఈ రోజు నేను సంతోషిస్తున్నాను. మేం దానిని పూర్తిగా నిర్మూలించే దిశగా పయనిస్తున్నాం. ఒకప్పుడు నక్సలైట్లు తుపాకులు పేల్చిన... రక్తంతో తడిసిన... అదే నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో ఈ రోజు అభివృద్ధి, విశ్వాసం, కృషికి ప్రతీక అయిన త్రివర్ణ పతాకం రెపరెపలాడుతోంది.

### 11. బ్యాంకు ఖాతాలు → యూపీఐ, గ్లోబల్ ఫిన్‌టెక్ ఆధిపత్యం

2015 – స్వాతంత్ర్యం వచ్చి అరవై ఏళ్లు గడిచినా... దేశంలోని 40 శాతం ప్రజలకు బ్యాంకు ఖాతా లేదు. పేదల కోసం బ్యాంకు తలుపులు తెరుచుకోలేదు.

2025 – మన సొంత యూపీఐ ప్లాట్‌ఫారమ్ ఈ రోజు ప్రపంచాన్ని ఆశ్చర్యపరుస్తోంది. భారత దేశంలోనే 50 శాతం రియల్ టైమ్ లావాదేవీలు యూపీఐ ద్వారా జరుగుతున్నాయి.

2026 – మనం ఇప్పటికే యూపీఐ, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ద్వారా మన సామర్థ్యాలను ప్రదర్శించాం. మన బలాన్నీ ప్రపంచానికి తెలియజేశాం. ఇప్పుడు భారత్ తన డిజిటల్ పబ్లిక్ టెక్నాలజీలను ప్రపంచంలోని ప్రతి మూలకూ తీసుకువెళ్లాలి.



# సెక్షన్ 22-A భూ రికార్డుల పునఃపరిశీలనను పక్కా ఆధారాలతో పూర్తి చేయాలి

- **ప్రభుత్వ ప్రయోజనం ఉన్న భూములు మాత్రమే 22-A జాబితాలో ఉండాలి**
- **ప్రతి సర్వే నంబర్‌కు ఆధారాలతో వర్క్‌షీట్ సిద్ధం చేయాలి – సబ్-రిజిస్ట్రార్లతో సమన్వయంతో పనిచేయాలి**
- **అధికారులకు జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు**

**రంగారెడ్డి జిల్లా వెలుతురు ఆగస్టు 16:**

సెక్షన్ 22–A కింద ఉన్న భూ రికార్డులను సమగ్రంగా పునః పరిశీలించి, ప్రభుత్వ ప్రయోజనం ఉన్న భూములను మాత్రమే 22–A జాబితాలో కొనసాగించాలని, ప్రభుత్వ ప్రయోజనం లేని భూములను సంబంధిత రికార్డులు, ప్రభుత్వ ఉత్తర్వులు, న్యాయపరమైన ఆధారాలను పరిశీలించి నిబంధనల ప్రకారం జాబితా నుంచి తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సెక్షన్ 22–A భూ రికార్డుల సవరణ పై నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి సర్వే నంబర్‌ను లోతుగా పరిశీలించాలని సూచించారు. కేవలం గతంలో 22–A జాబితాలో ఉందనే కారణంతో భూమిని కొనసాగించరాదని, 22–Aలో కొనసాగించడానికి స్పష్టమైన ప్రభుత్వ ప్రయోజనం, సంబంధిత రికార్డులు, పక్కా ఆధారాలు ఉండాలని స్పష్టం చేశారు.

**ప్రభుత్వ ప్రయోజనం ఉన్న కేటగిరీలను మాత్రమే పరిశీలించాలి**

సెక్షన్ 22–Aలోని 1–A నుంచి 1–E వరకు కేటగిరీలను సంబంధిత నిబంధనలు, ప్రభుత్వ ఉత్తర్వులు, రెవెన్యూ రికార్డుల ఆధారంగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. అసైన్డ్ ల్యాండ్స్, ప్రభుత్వ భూములు, వక్ఫ్, ఎండోమెంట్, భూదాన్, సీలింగ్, ULC తదితర ప్రభుత్వ ప్రయోజనం ఉన్న భూములకు సంబంధించి పూర్తి ఆధారాలను పరిశీలించిన అనంతరం మాత్రమే తుది నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు.ప్రభుత్వ ప్రయోజనం లేదని రికార్డుల ద్వారా నిర్ధారణ అయిన భూములను 22–A జాబితా నుంచి తొలగించేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. ఖస్రా పహాణీ, పహాణీ, IGRS రికార్డులు, పాత–కొత్త సర్వే నంబర్లు, గెజిట్ నోటిఫికేషన్లు, ULC/సీలింగ్ రికార్డులు, ల్యాండ్ అక్విజిషన్ రికార్డులు,సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వులు తదితర ఆధారాలను తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు.

**పాత రికార్డులను ప్రస్తుత పరిస్థితులతో సరిపోల్చాలి**

గతంలో వివిధ కారణాలతో 22–A జాబితాలో చేరిన భూములకు సంబంధించి అనంతరం రెగ్యులరైజేషన్, ప్రభుత్వ ఉత్తర్వులు, కోర్టు ఆదేశాలు లేదా ఇతర మార్పులు జరిగినప్పటికీ రికార్డులు అప్‌డేట్ కాకపోవడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. అందువల్ల ప్రతి సర్వే నంబర్‌ను ప్రస్తుత రికార్డులతో క్రాస్ వెరిఫై చేయాలని ఆదేశించారు. తప్పుగా నమోదైన విస్తీర్ణం, సర్వే నంబర్, కేటగిరీ తదితర వివరాలను సరి చేయాలని, జీరో ఎక్స్‌టెంట్ ఉన్న చోట సరైన వివరాలు నమోదు చేయాలని, అధికంగా నమోదైన విస్తీర్ణాన్ని సరిచేయాలని సూచించారు. రెగ్యులరైజ్ అయిన విస్తీర్ణాన్ని సంబంధిత ఆధారాల ప్రకారం గుర్తించి, అవసరమైన సవరణలు చేపట్టాలని తెలిపారు.

**పార్ట్ సర్వే నంబర్లపై ప్రత్యేక శ్రద్ధ**

పార్ట్ సర్వే నంబర్ల విషయంలో అధికారులు మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. ఒకే సర్వే నంబర్ లో కొంత విస్తీర్ణం రెగ్యులరైజ్ అయి, మిగిలిన భాగం ప్రభుత్వ ప్రయోజనం ఉన్న సందర్భాల్లో రెండు భాగాల వివరాలను స్పష్టంగా గుర్తించాలని తెలిపారు. ప్రతి పార్ట్ సర్వే నంబర్‌కు సంబంధించిన మొత్తం విస్తీర్ణం, రెగ్యులరైజ్డ్ భాగం, ప్రభుత్వ ప్రయోజనంలో ఉన్న మిగిలిన భాగం,సంబంధిత డాక్యుమెంటరీ ఎవిడెన్స్‌ను స్పష్టంగా నమోదు చేయాలని ఆదేశించారు.

**వక్ఫ్, భూదాన్, సీలింగ్, ULC భూములపై లోతైన పరిశీలన**

వక్ఫ్ భూములకు సంబంధించి గజిట్‌లోని వివరాలను అసలు రికార్డులతో సరి పోల్చాలని కలెక్టర్ సూచించారు. వక్ఫ్ జాబితాలోని నంబర్ ను పొరపాటున సర్వే నంబర్‌గా నమోదు చేసిన సందర్భాలను గుర్తించి సరి చేయాలని తెలిపారు. భూదాన్ భూముల విషయంలో పాత సర్వే నంబర్, కొత్త సర్వే నంబర్, సంబంధిత పాత రికార్డులు, భూమి వాస్తవ పరిస్థితిని పరిశీలించాలని సూచించారు. అవసరమైతే ఫీల్డ్ వెరిఫికేషన్ నిర్వహించి, పూర్తి ఆధారాలతో నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. సీలింగ్, ULC భూముల్లో రెగ్యులరైజ్ అయిన విస్తీర్ణం, సర్ప్లస్‌గా మిగిలిన విస్తీర్ణాన్ని విడివిడిగా గుర్తించి, సర్వే నంబర్ వారీగా పూర్తి వివరాలు సిద్ధం చేయాలని తెలిపారు.

**ప్రైవేట్ వివాదాలను 22-Aతో ముడిపెట్టవద్దు**

ప్రైవేట్ వ్యక్తుల మధ్య వివాదాలు, కోర్టు కేసులు, స్టే, స్టేటస్‌కో, ఇంజంక్షన్ ఆర్డర్లు, IT/ED/ACB అటాచ్మెంట్లు తదితర అంశాలను కేవలం ఆ కారణంతో 22–A జాబితాలో చేర్చరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇలాంటి అంశాలకు సంబంధిత ప్రత్యేక రికార్డులు, మాడ్యూల్స్ లేదా ప్రత్యేక జాబితాలు నిర్వహించాలని సూచించారు. వ్యవసాయ భూములకు సంబంధించిన కోర్టు కేసులు, అటాచ్మెంట్లు తదితర అంశాలను సంబంధిత ఆన్‌లైన్ మాడ్యూల్‌లో నమోదు చేసి నిబంధనల ప్రకారం నిర్వహించాలని తెలిపారు.

**సబ్-రిజిస్ట్రార్లతో సమన్వయం తప్పనిసరి**

22–Aకు సంబంధించి సబ్–రిజిస్ట్రార్ కార్యాలయాల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదు, అభ్యంతరం లేదా సందేహాన్ని సంబంధిత తహసీల్దార్లు సబ్–రిజిస్ట్రార్‌తో సమన్వయం చేసుకుని పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి కేసుకు ప్రత్యేక రిమార్క్ నమోదు చేసి, కేసు సంఖ్య, సర్వే నంబర్, అభ్యంతర స్వరూపం, పరిశీలించిన ఆధారాలు, తీసుకున్న నిర్ణయం తదితర వివరాలను రోజువారీ ప్రొఫార్మాలో నమోదు చేయాలని సూచించారు. అవసరమైన రికార్డులను పూర్తిగా పరిశీలించకుండా వెంటనే ప్రతికూల సమాధానం ఇవ్వవద్దని, అవసరమైతే రెండు–మూడు రోజుల సమయం తీసుకుని పక్కా ఆధారాలతో స్పష్టమైన సమాధానం ఇవ్వాలని సూచించారు. తహసీల్దార్, సబ్–రిజిస్ట్రార్ కార్యాలయాలు ఒకే సమాచారంతో, స్పష్టమైన సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

**ప్రతి సర్వే నంబర్‌కు వర్క్‌షీట్ తప్పనిసరి**

22–A సవరణ ప్రక్రియలో ప్రతి సర్వే నంబర్‌కు ప్రత్యేక వర్క్‌షీట్ సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అందులో పాత స్థితి, ప్రస్తుత స్థితి, మార్పుకు కారణం, సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వులు, రికార్డు ఆధారాలు, విస్తీర్ణ వివరాలు, ప్రతిపాదిత చర్య వంటి అంశాలను స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు.

"ఈ సర్వే నంబర్‌ను 22–Aలో ఎందుకు కొనసాగిస్తున్నాం? దీనికి ప్రభుత్వ ప్రయోజనం ఏమిటి? అందుకు ఆధారం ఏమిటి?" అనే ప్రశ్నలకు ప్రతి కేసులో స్పష్టమైన సమాధానం ఉండేలా అధికారులు రికార్డులను సిద్ధం చేసుకోవాలని సూచించారు.ఉన్నతస్థాయి సమీక్షకు పూర్తి వివరాలతో సిద్ధంగా ఉండాలి

**పెండింగ్ పనులను వేగవంతం చేయాలి**

మండలాల వారీగా పూర్తయిన ఫార్ములు, సవరణలకు పంపిన ఫార్ములు, పెండింగ్‌లో ఉన్న గ్రామాలు, గుర్తించిన తప్పులు, పరిష్కరించిన అంశాల వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

పెండింగ్‌లో ఉన్న గ్రామాల పనులను త్వరితగతిన పూర్తి చేసి, అవసరమైన డాక్యుమెంటరీ ఎవిడెన్స్‌తో జిల్లా స్థాయికి పంపాలని సూచించారు. పెద్ద విస్తీర్ణాలకు సంబంధించిన కేసులు, పార్ట్ సర్వే నంబర్లు, ULC/సీలింగ్, వక్ఫ్, భూదాన్, HMDA తదితర సున్నితమైన అంశాలను ప్రత్యేకంగా పరిశీలించాలని తెలిపారు.

**పారదర్శకమైన రికార్డులే లక్ష్యం**



సెక్షన్ 22–A సవరణ ప్రక్రియలో ప్రభుత్వ ప్రయోజనం ఉన్న భూమి పొరపాటున జాబితా నుంచి తొలగిపోకుండా, అదే సమయంలో ప్రభుత్వ ప్రయోజనం లేని భూమి జాబితాలో కొనసాగకుండా అధికారులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని కలెక్టర్ సి. నారాయణ రెడ్డి స్పష్టం చేశారు. క్లారిటీ లేని అంశాలను స్వయంగా నిర్ణయించి ముందుకు పంపకుండా, అవసరమైన సందర్భాల్లో ఉన్నతాధికారుల నుంచి స్పష్టత తీసుకోవాలని సూచించారు. ప్రతి అధికారి తన పరిధిలోని రికార్డులను పూర్తిగా పరిశీలించి, అవసరమైనప్పుడు పక్కా ఆధారాలతో సమాధానం చెప్పే విధంగా సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ ప్రయోజనం ఉన్న భూముల పరిరక్షణ, తప్పుగా నమోదైన వివరాల సవరణ, ఖచ్చితమైన రికార్డు నిర్వహణ, రెవెన్యూ మరియు రిజిస్ట్రేషన్ శాఖల మధ్య సమన్వయం ద్వారా సెక్షన్ 22–A భూ రికార్డులను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి స్పష్టం చేశారు.

## మంచాలలో పోచమ్మ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న గ్రామసర్పంచ్



- **పోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు**
- **ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలి**
- **గ్రామసర్పంచ్ ఏర్పుల మానస వినయ్, మాజీ ఎంపీటీసీ ఎద్మ నరేందర్ రెడ్డి**

**మంచాల వెలుతురు ఆగస్టు16:**

మంచాల గ్రామంలో పోచమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాల సందర్భంగా పోచమ్మ అమ్మవారిని దర్శించుకొని గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షి స్తూ ప్రత్యేక పూజల చేసిన మంచాల గ్రామసర్పంచ్ ఏర్పుల మానస వినయ్ ఉపసర్పంచ్ పం దుల లింగంగౌడ్ గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాజీ ఎంపీటీసీ ఎద్మ నరేందర్ రెడ్డి అనంతరం పోచమ్మ అమ్మవారికి కానుకగా గ్రామ సర్పంచ్ మానస వినయ్10,000వేల రూపాయలు ఉపసర్పంచ్ పందుల లింగంగౌడ్ 5,000వేల రూపాయలు కానుకగా సమర్పించారు ఈకార్యక్రమంలో మంచాల

గ్రామ వార్డు సభ్యులు నీళ్ల పారిజా త కృష్ణ గ్యార జంగయ్య మల్గ శ్రీశైలం మాజీ ఎంపీటీసీ రావుల మల్లయ్య కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు రావుల శ్రీనివాస్ సీనియర్ నాయకులు ప్రేమకర్ రెడ్డి నారెడ్డి హరికిషన్ రెడ్డి ఎరుకొండరాము లు ఓరుగంటి లింగంగౌడ్ మాజీ వార్డు సభ్యులు సంతోష ఎలామోని యాదయ్య పొనగంటి సం పత్ గ్యార శరత్ రావుల ఆనంద్ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## మానేరు డ్యాం వద్ద ఘనంగా గంగమ్మ బోనాల జాతర

- **ముఖ్య అతిథిగా హాజరైన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్**

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 16:**



కరీంనగర్ పట్టణ గంగపుత్ర (బెస్త) సంఘం ఆధ్వర్యంలో మానేరు డ్యాం వద్ద గంగమ్మ తల్లికి బోనాల జాతరను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగిన ఈ జాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై గంగమ్మ తల్లికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ పవిత్ర గంగమ్మ బోనాల జాతరకు కరీంనగర్ నగర మేయర్ శ్రీ కొలగాని శ్రీనివాస్ గారు ముఖ్య అతిథిగా హాజరై గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి దివ్య ఆశీస్సులు, తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.ఈ సందర్భంగా గంగపుత్ర సంఘం ప్రతినిధులు మేయర్ శ్రీ కొలగాని శ్రీనివాస్ గారిని సాదరంగా ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. గంగమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మేయర్ ఆకాంక్షించారు. గంగమ్మ బోనాల జాతర సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించగా, మానేరు డ్యాం పరిసర ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణంతో సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శ్రీ పెద్దపల్లి శ్రీలేఖ జితేందర్, నాంపల్లి రేణుక శ్రీనివాస్, కో–ఆప్షన్ సభ్యులు బల్వీర్ సింగ్, పట్టణ గంగపుత్ర సంఘం నగర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి శ్రీ నాగుల రాజారాం, కోశాధికారి శ్రీ గడప నర్సింహస్వామి, ఉపాధ్యక్షులు, సం యుక్త కార్యదర్శులు, ఇతర కార్యవర్గ సభ్యులు, గంగపుత్ర సంఘం ప్రతినిధులు , పెద్ద ఎత్తున భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెదిరే వేణుగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకల్లో మాధగోని

- **న్యాయవాది వేణుగోపాల్ రెడ్డి రాష్ట్రస్థాయిలో పబ్లిక్ ప్రాసి క్యూటర్ గా ఎదగాలి**
- **వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్**

**ఇబ్రహీంపట్నం వెలుతురు ఆగస్టు 16:**



ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఇబ్రహీంపట్నం కోర్టు సీనియర్ న్యాయవాది పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెదిరే వేణుగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి వెదిరే వేణు గోపాల్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్ అంత టి రాజు గౌడ్ ప్రజాగలం భూపాల్ ఈ సందర్భంగా వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్ మాట్లా డుతూ ఆరుట్ల గ్రామానికి చెందిన న్యాయవాది వెదిరె వేణుగోపాల్ రెడ్డి గారు ఇబ్రహీంపట్నం ని యోజకవర్గం ప్రజలకు రాజకీయ పార్టీల నాయకులకు పెద్దలకు మంచి పరిచయం ఉన్న వ్యక్తి ప్రతి ఒక్కరిని పేరు పెట్టి ఆప్యాయంగా పలకరించే న్యాయవాది మంచాల మండలంలో ఏదైనా గొడవలు జరిగి పోలీసు కేసులు అయితే ముందుగా గుర్తుకొచ్చే న్యాయవాది వెదిరె వేణుగో పా ల్ రెడ్డి అన్నారు వేణుగోపాల్ రెడ్డి గారు న్యాయవాది వృత్తిలో ఇంకా ఎదిగి రాష్ట్రస్థాయిలో పబ్లిక్ ప్రాసి క్యూటర్ గా కావాలని కోరుకున్నారు ఈకార్యక్రమంలో రెడ్డి దండు హన్మంత్ వెదిరె నర సింహారెడ్డి భగవంతు రెడ్డి హరి రెడ్డి పాండాల నరసింహగౌడ్ దూసరి రాజు గౌడ్ రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆరుట్ల గ్రామంలో ఆరుట్ల ఇరాన్ చాయి కేఫ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న గ్రామ పెద్దలు

- **యువత స్వయం ఉపాధితో అభివృద్ధి సాధించాలి**
- **మాజీ ఎంపీటీసీ చీరాల రమేష్, గ్రామ ఉపసర్పంచ్ నూకంరాజు ముదిరాజ్, కురుమ సంఘం అధ్యక్షుడు రావుల భాష**




**మంచాల వెలుతురు ఆగస్టు16:**

మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో జోగిని శేఖర్ నూతనంగా ఏర్పాటు చేసిన ఇరానీ చాయ్ కే ఫ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న గ్రామ పెద్దలు మాజీ ఎంపీటీసీ చీరాల రమేష్, ఉపసర్పంచ్ నుకం రాజుముదిరాజ్ కురుమ సంఘం అధ్యక్షుడు రావుల భాష మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో యువత స్వయం ఉపాధితో అభివృద్ధి సాధించాలని తెలిపారు

ఈకార్యక్రమంలో గ్రామపెద్దలు మొర్రి ఐలయ్య మానిపాటి కుమార్ వార్డు సభ్యురాలు లాలగారి మణెమ్మ, గ్రామ పెద్దలు కొత్తపల్లి మహేందర్ గౌడ్ యాదయ్య లాలగారి జంగయ్య, బైకని మహేందర్ యాదవ్ శంకర్,బాలరాజ్ సైదులు రాజు సాయి భాష పాల్గొన్నారు.

## టంగుటూరులో వైభవంగా ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం

- **ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**శంకర్పల్లి, వెలుతురు ఆగస్టు 16 :**



శంకర్పల్లి మండలం టంగాటూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గడ్డం అరుణ ఇందిరమ్మ ఇల్లు ఆదివారం వైభవంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ముఖ్య అతిథిగా విచ్చేసి, రిబ్బన్ కట్ చేసి నూతన గృహాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ.. పేదల సొంతింటి కలని సాకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ముఖ్య ఉద్దేశమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బద్దం హరితా కృష్ణారెడ్డి (గ్రామ సర్పంచ్), గ్రామ ఉప సర్పంచ్ , వార్డు సభ్యులు, బొల్లారం వెంకటరెడ్డి (శంకర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు), చంద్రమౌళి (శంకర్పల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్), గోపాల్ రెడ్డి (డీసీసీ వైస్ ప్రెసిడెంట్), శేఖర్ (మోకిలా సర్పంచ్), సత్యనారాయణ (మోకిలా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు), కాంత్ రెడ్డి (పిల్లిగుండ్ల సర్పంచ్), నరేందర్ రెడ్డి (అలంకన్ గూడ మాజీ సర్పంచ్), పోలీస్ రామిరెడ్డి (సీనియర్ నాయకులు), మహిపాల్ రెడ్డి (టంగుటూరు కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్), మాణిక్య రెడ్డి (కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు), గ్రామ ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు , గ్రామస్తులు భారీగా పాల్గొన్నారు.



## క్లాస్ ఫస్ట్ లో ప్రతిభ కనబరిచిన బజార్ నవదీప్

- **తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తపరిచారు**

**ఇబ్రహీంపట్నం వెలుతురు ఆగస్టు 16:**



ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామానికి చెందిన మంచిరెడ్డి అనంతరెడ్డి మాట్లాడుతూ.ఇలాంటివి ఇంకాఎన్నో విజయాలు సాధించాలని ఆయన కోరారు నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని నిరూపించాలి ఆయన హర్షంవ్యక్తం చేశారు కన్న తల్లిదండ్రులకు సమా జానికి మీ తెలివితేట లు మీమేధస్సు ఉన్న ఊరుకు ఉపయోగపడే విధంగా ఉండాలని ఆయన ఆకాంక్షిం చారు. 80వగణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఎలిమినేడు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులకు క్లాస్ ఫస్ట్ 1,116 రూపాయలు మనీ ప్రైస్ గా ఇచ్చారు అండ్ సెకండ్ విద్యార్థులకు నగదు చొప్పున బహుమతి ఇవ్వ డం జరి గింది ఇట్టి విషయానికి గ్రామస్తులు ఉపాధ్యా యులు గ్రామ పెద్దలు,విద్యార్థుల తల్లిదండ్రులు యూత్ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలియజేశారు.

# పెండింగ్ ప్రాజెక్టులు, బునాదిగాని కాల్వకు నిధుల కోసం చలో హైదరాబాద్

- ఆగస్టు 29 ,30, 31 పాదయాత్ర
- సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మాటూరి బాలరాజు.




**మోత్కూర్, ఆగష్టు 16,వెలుతురు :** యాదాద్రి భువనగిరి జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని, మోత్కూరు ప్రాంతానికి సాగునీరందించే బునాదిగాని కాలువకు నిధులు విడుదల చేయాలని కోరుతూ ఆగస్టు 29 30 ,31 ,తేదీలలో సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించే పాదయాత్రలో ప్రజలంతా కదలి జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు పిలుపునిచ్చారు. ఆదివారం రోజున సిపిఎం మోత్కూరుమండల కమిటీ సమావేశంలో పాల్గొన్న బాలరాజు గారు మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా బునాదిగాని కాలువ కేటాయింపులు లేక కాల్వ వెడల్పు చేయ్యాలని రైతులు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఈ బడ్జెట్ సమావేశాల్లోనే నిధులు విడుదల చేసి కాల్వ పనులు పూర్తి చేసి సాగునీరు అందించాలని, జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని, కాలేశ్వరం ప్రాజెక్టుకు నిర్వాసితులకు చెల్లించాల్సిన 420 కోట్ల రూపాయలు సత్వరమే విడుదల చేసి ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. నవాబుపేట రిజర్వాయర్ ద్వారా గుండాల ప్రాంతానికి సాగునీరు అందించే పథకాన్ని కాలువలు తవ్వి వదిలేసారని నీటి విడుదలకు నోచుకోక రైతాంగం వలసలు బోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పనులకు నిధులు ప్రకటించి, కేటాయించాలని కోరుతూ ఆగస్టు 29 నుండి భువనగిరి నుంచి పాదయాత్ర ప్రారంభిస్తున్నామని, ఈ పాదయాత్ర 29, 30 , 31 మూడు రోజులు కొనసాగించి హైదరాబాదులోని ఆగస్టు 31న ఇందిరా పార్క్ వద్ద మహ ధర్నా నిర్వహిస్తున్నామని జిల్లాలోని రైతులు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరు మల్లేశం, సిపిఎం జిల్లా కమిటీ బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకట నర్సు, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, ముత్తమ్మ,పామనగుల్ల రమేష్, మామిడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నమాజ్‌కు వెళ్లి తిరిగిరాని 60 ఏళ్ల వ్యక్తి

- మహ్మద్ సామీ ఉద్దీన్ సాహెబ్ ఆచూకీ కోసం కుటుంబ సభ్యుల విజ్ఞప్తి...



**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 16:** హైదరాబాద్ మాదన్నపేట, కర్మన్‌గూడకు చెందిన మహ్మద్ సామీ ఉద్దీన్ సాహెబ్ (60) ఈ నెల 14న శుక్రవారం నమాజ్ కోసం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు బంధువులు, పరిచయస్తుల వద్ద ఆరా తీస్తూ విస్తృతంగా గాలించినప్పటికీ ఆయన ఆచూకీ లభించలేదు. తప్పిపోయిన సమయంలో ఆయన ముదురు ఆకుపచ్చ రంగు షర్ట్, గ్రే రంగు ప్యాంట్ ధరించి ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఆయన ఆచూకీ తెలిసిన వారు లేదా ఎక్కడైనా కనిపించినట్లయితే వెంటనే 9515300799, 7989638225, 9948186496 నంబర్లకు సమాచారం అందించాలని కుటుంబ సభ్యులు కోరారు. అలాగే హైదరాబాద్‌లోని మాదన్నపేట పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మహ్మద్ సామీ ఉద్దీన్ సాహెబ్ ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నందున, సమాచారం తెలిసిన వారు వెంటనే స్పందించాలని కోరుతున్నారు.

# ఇబ్రహీం మృతి పాత్రికేయ రంగానికి తీరని లోటు

- రామన్నపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఏటెల్లి శ్రీనివాస్



**రామన్నపేట వెలుతురు ఆగస్టు 16:** సీనియర్ పాత్రికేయులు ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ఎండి ఇబ్రహీం మృతి పాత్రికేయ రంగానికి తీరనిలోటని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఏటెల్లి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం స్థానిక సుభాష్ సెంటర్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పాత్రికేయ రంగంలో విశేష కృషిచేసి జర్నలిస్టుల సమస్యల పట్ల నిరంతరం పోరాటం చేసిన వ్యక్తి ఇబ్రహీం అని కొనియాడారు. ఆయన మృతి పట్ల దుర్భంధు వ్యక్తం చేస్తూ మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి అప్పం చెన్నకేశ్వర్, గౌరవ సలహాదారులు భైరబోయిన రమేష్, బూరుగు వెంకటేశం, సభ్యులు లవణం చంద్రశేఖర్, జీనుకల శ్రీను, లవణం ఉపేందర్, బత్తుల గణేష్, నోముల శంకర్, కైరంకొండ సంతోష్, సంగిశెట్టి పాండు, వీరమళ్ళ రమేష్ వివిధ పార్టీల నాయకులు కూనూరి సాయికుమార్, నకిరేకంటి మొగులయ్య, పోచబోయిన మల్లేశం, బందెల రాములు, సాల్వర్ అశోక్, ఎండి. జమీరుద్దీన్, ఎండి అక్రమ్, మొటే రమేష్, , పల్లపు రవి, దావునూరి వెంకటేశం పాల్గొన్నారు.

# పాపన్న జయంతి సందర్భంగా గౌడుల సమస్యలను పరిష్కరించాలి




**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 16:** గౌడ కుల వృత్తిదారుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, పెండింగ్‌లో ఉన్న నిధులను విడుదల చేయాలని బీసీ పీపుల్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బొంగు వెంకటేష్ గౌడ్ డిమాండ్ చేశారు.ఆగస్టు 18న ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్న నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ, పాపన్న జయంతి రోజున గౌడ కుల వృత్తిదారులకు ప్రభుత్వం తగిన హామీలు, నిధులు ప్రకటించాలని కోరారు.తెలంగాణలోని 33 జిల్లాల్లో గౌడ వృత్తి నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు మరణించిన వృత్తిదారులు, అలాగే కాలు, చేతులు విరిగి ప్రమాద బాధితులైన వారికి అందాల్సిన సుమారు రూ.17 కోట్ల నిధులు పెండింగ్‌లో ఉన్నాయని ప్రభుత్వం వెల్లడించిందని తెలిపారు. ఆ నిధులను పాపన్న జయంతి రోజునే విడుదల చేసి బాధిత కుటుంబాలకు, వృత్తిదారులకు న్యాయం చేయాలని కోరారు.అలాగే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో కోకాపేట్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ భవన్ నిర్మాణానికి రూ.5 కోట్లతో శంకుస్థాపన జరిగిందని, ప్రస్తుతం ఆ భవన నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం రూ.50 కోట్ల నిధులు విడుదల చేసి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.గౌడ కార్పొరేషన్‌కు తగినన్ని నిధులు కేటాయించి, కల్లు గీత వృత్తిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందే లా చర్యలు తీసుకోవాలని అన్నారు. కల్లు గీత వృత్తిదారులకు రూ.2 లక్షల ఆర్థిక సహాయం, అలాగే ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా వైన్స్ వ్యాపారంలో 25 శాతం వాటా కల్పించే అంశాన్ని పాపన్న జయంతి ఉత్సవాల్లో ప్రకటించాలని కోరారు. అదేవిధంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని, పాపన్న పేరుతో జనగామ జిల్లాకు అధికారికంగా నామకరణం చేయాలని డిమాండ్ చేశారు.

# రైల్వే గేట్ తెరిపించి ప్రజలకు దారి చూపిన యువకుడు



**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 16:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని కోహీర్ రైల్వే గేట్‌లో సాంకేతిక సమస్య తలెత్తడంతో గేట్ మూసుకుపోయి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్న సమయంలో కోహీర్‌కు చెందిన యువకుడు ఫిర్దౌస్ సేవా భావంతో ముందుకు వచ్చాడు. గేట్‌ను సాధారణంగా నిర్వహించలేని పరిస్థితిని గమనించిన ఫిర్దౌస్.. ప్రజలు రాకపోకలు సాగిం చేందుకు తన చేతులతో రైల్వే గేట్‌ను పైకెత్తి పట్టుకుని వారికి దారి కల్పిం చాడు. ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమయంలో స్పందించి వారికి సహాయం చేసిన ఫిర్దౌస్‌ను స్థానికులు అభినందించారు. సమస్యను చూసి ప్రేక్షకుడిగా నిలబడకుండా, బాధ్యతగా స్పందించి ప్రజలకు సహకరించడం అభినందనీయమని పేర్కొన్నారు. సమాజంలో యువత సేవాభావం తో ముందు కు వస్తే ప్రజలకు ఎంతో జరుగుతుందని అన్నారు.

# ముత్యాలమ్మ తల్లి ఊరేగింపు కార్యక్రమాలు లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**రామన్నపేట వెలుతురు ఆగస్టు 16:** మండలం ఇంద్రపాలనగరం గ్రామంలో నిర్వహించిన శ్రీ ఇంద్రపాల ముత్యాలమ్మ తల్లి ఊరేగింపు కార్యక్రమం సందర్భంగా నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దాతల సహకారంతో నిర్మించిన నూతన వసతి గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు బందెల రాములు పోషబోయిన మల్లేశం ఇంద్రపాలనగరం బోగారం సర్పంచులు గర్దాస్ విక్రమ్, కోనూరు సాయికుమార్ జిల్లా నాయకులు బద్దుల రమేష్, మందడి సాగర్ రెడ్డి, ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి నాయకులు రవ్వ నరసింహ, మంటి లింగస్వామి, వరికుప్పల స్వామి, చిన్నపాక శ్రీనివాస్, రాస వెంకటేశ్వర్లు, యాదయ్య, దశరథ, రమేష్, శ్రీకాంత్, సాయి, భాస్కర్, వెంకన్న, రవి తదితరులు పాల్గొనడం జరిగింది.

# వినియోగదారుల సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక



**మోత్కూర్, ఆగష్టు 16,వెలుతురు :** మోత్కూర్ వినియోగదారుల సంక్షేమ సంఘం నూతన కమిటీని జిల్లా వినియోగదారుల సంఘాల సమన్వయ కమిటీ అధ్యక్షుడు పోచం సోమయ్య గారి ఆధ్వర్యంలో ఏకాగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ లో అధ్యక్షులుగా మహమ్మద్ రఫీ,ఉపాధ్యక్షులుగా పసల ప్రతాప్,ప్రధాన కార్యదర్శిగా నిలిగొండ సైదులు, కార్యదర్శులుగా పసునూరి సురేష్, జంగ నాగయ్య, కోశాధికారిగా పెండెం నరహరి, కార్యవర్గ సభ్యులుగా కురుమేటి యాదయ్య ,బిరుదు శ్రీను, జి .మురళిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం అధ్యక్షులు మహ్మద్ రఫీ మాట్లాడుతూ వినియోగదారుల సమస్యల పరిష్కారాన్ని కోసం కృషి చేస్తానని అన్నారు. వినియోగదారులకు సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే సంఘం దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

# ఘనంగా మాచనపల్లి లో బోనాల పండుగ



**నూతనకల్ ఆగస్టు 16(వెలుతురు)**

నూతనకల్ మండలం మాచనపల్లి గ్రామంలో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఉన్న ప్రజలకు ఆయురారోగ్యాలు పాడిపంటలు ప్రజలు చల్లగా ఉండాలని గ్రామ దేవతలు అయినా ముత్యాలమ్మ, ఊర ముత్యాలమ్మ, మైసమ్మ తల్లులకు శ్రావణ మాసంలో బియ్యము పప్పు పాలు బెల్లం కలిపి బోనం చేసి దేవతలకు నైవేద్యంగా బోనమును సమర్పించుకుంటారు. మొక్కులు ఉన్న వారు దేవతలకు బట్టలు సమర్పించుకుంటారు కోళ్లు యాటపోతులను బలి ఇచ్చి మొక్కులను చెల్లించుకుంటారు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించుకొని పూజలు నిర్వహిస్తారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ గూగుతోతు కోటేష్ , ఉప సర్పంచ్ బోల్క కొమరయ్య , పౌరులు మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి



**గుండాల ఆగస్టు 16(వెలుతురు):** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో భారతరత్న, మాజీ ప్రధానమంత్రి శ్రీ అటల్ బిహారీ వాజపేయి గారి వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు వాజపేయి గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దేశ సేవలో అటల్ బిహారీ వాజపేయి గారు చేసిన కృషి అపారమని కొనియాడారు. సుపరిపాలన, జాతీయ సమైక్యత, ప్రజాసేవ పట్ల ఆయన చూపిన నిబద్ధత నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. భారత రాజకీయాల్లో వాజపేయి గారు చెరగని ముద్ర వేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో గుండాల మండల బీజేపీ అధ్యక్షుడు పింగళి విజయ భాస్కర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు వెంపటి సురేష్, మండల ప్రధాన కార్యదర్శి ఆవుల సాయితేజ, బీజేవైఎం అధ్యక్షుడు సింగారం రాజు, గ్రామ అధ్యక్షులు అవిరెండ్ల సతీష్, బంగారోజు సోమన్న, సీనియర్ నాయకులు మహేష్ పాల్గొన్నారు.

# గుండాల మండలంలో గ్రామాల్లో ఘనంగా బోనాల పండుగ ఉత్సవాలు



- భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాల సమర్పణ.. పల్లెల్లో మార్మోగిన భక్తి సందడి

**గుండాల, ఆగస్టు 16 (వెలుతురు):** తెలంగాణ పల్లె సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ గ్రామాల్లో ఘనంగా జరిగింది. మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, బోనాలను అందంగా అలంకరించి డప్పు చప్పుళ్ల మధ్య అమ్మవారి ఆలయాలకు ఊరేగింపుగా తీసుకెళ్లి భక్తిశ్రద్ధలతో సమర్పించారు.అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాలను ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. డప్పు వాయిద్యాల నడుమ మహిళల బోనాల ఊరేగింపులు, గ్రామాల్లో పండుగ సందడిని మరింత పెంచాయి. కుటుంబ సమేతంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.పాడిపంటలు సమృద్ధిగా పండాలని.. గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని భక్తులు వేడుకున్నారు. బోనాల సందర్భంగా గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు, పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. తెలంగాణ పల్లె జీవన విధానం, ఆచార వ్యవహారాలు, భక్తి విశ్వాసాలకు బోనాల పండుగ అద్దం పడుతోందని స్థానికులు పేర్కొన్నారు. తరతరాలుగా వస్తున్న .

ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ భక్తులు ఉత్సాహంగా బోనాల వేడుకల్లో పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దమ్మ ముత్యాలమ్మ బోనాల పండుగ



**నార్కట్ పల్లి, వెలుతురు ఆగస్టు 16 :**

యాదవుల ఆరాధ్య దైవం పెద్దిరాజు పెద్దమ్మ, ముత్యాలమ్మ బోనాల పండుగను ఆదివారం యాదవులు అమ్మవారికి బోనాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్ద గొల్ల కొమ్మనబోయిన మల్లేష్ యాదవ్, సారి గొల్ల దాసరి కృష్ణ, దాసరి శివరాజ్ యాదవ్, కొమ్మనబోయిన మల్లేష్ యాదవ్, దాసరి నరసింహ, మహాలింగం, దాసరి శివ, రవి,రవి,కొమ్మనబోయిన సతీష్, రామలింగయ్య, యాదయ్య,శివరాజ్,శంకరయ్య, మల్లేష్ యాదవ్, మల్లయ్య, సింహాద్రి, సత్యనారాయణ, సాయి తేజ, మణిదీప్, రాంచరణ్, ఫణి, యాదవసోదరులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ................నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**రామన్నపేట వెలుతురు ఆగస్టు 16:**

జనం పెల్లి గ్రామానికి చెందిన సింగం మల్లేష్ కుమారుని వివాహము రామన్నపేట పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మి గార్డెన్ లో జరగగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు బందెల రాములు, పోషబోయిన మల్లేశం మాజీ సర్పంచ్ రేఖ యాదయ్య జిల్లా నాయకులు బద్దుల రమేష్ ఉప సర్పంచ్ చొప్పరి నరసింహ నాయకులు మిర్యాల మల్లేశం, సింగం రోశయ్య, ఆవుల శ్రీధర్, చొప్పరి ఎల్లయ్య, మందడి నర్సిరెడ్డి, ఈతాకుల రాజు, ఎర్రబోయిన గోపాల్ తదితరులు పాల్గొనడం జరిగింది.



### దళిత ఎమ్మెల్యేకు అవమానం..

# సీఎం వెంటనే క్షమాపణ చెప్పాలి!

- దళిత ఎమ్మెల్యేను ప్రభుత్వ కార్యక్రమానికి దూరంగా పెట్టడం అవమానించడమేనని ఆరోపణ....

**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 16:**
దళిత వర్గానికి చెందిన జహీరాబాద్ ఎమ్మెల్యే కొణింటి మాణిక్‌రావును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అవమానించారని బీఆర్ఎస్ నాయకులు తీవ్రస్థాయిలో ఆరోపించారు. సంగారెడ్డి జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొన్న ప్రభుత్వ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యుడైన మాణిక్‌రావును ఆహ్వానించకపోవడం ప్రజాస్వామ్య సంప్రదాయాలకు విరుద్ధమని మండిపడ్డారు. ప్రభుత్వ కార్యక్రమానికి నియోజకవర్గ ఎమ్మెల్యేను ఆహ్వానించకపోవడం వెనుక ఉద్దేశం ఏమిటో ముఖ్యమంత్రి ప్రజలకు సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మాణిక్‌రావు దళిత వర్గానికి చెందిన ప్రజాప్రతినిధి కావడంతోనే ఆయనను కార్యక్రమానికి దూరంగా పెట్టారని వారు ఆరోపించారు.

**మాణిక్‌రావు ప్రశ్నిస్తారనే భయంతోనేనా?**
కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలు, సంక్షేమ పథకాల అమలు, ఆరు గ్యారెంటీలపై ఎమ్మెల్యే మాణిక్‌రావు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారనే భయంతోనే ఆయనకు ఆహ్వానం ఇవ్వలేదని బీఆర్ఎస్ నేతలు విమర్శించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే ప్రతిపక్ష ప్రజాప్రతినిధులను ప్రభుత్వ కార్యక్రమాలకు దూరంగా పెట్టడం సరైన విధానం కాదన్నారు. దళితుల పట్ల తమకు ఎంతో ప్రేమ ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం చెబు తోందని, అయితే ఆ ప్రేమను మాటల్లో కాకుండా చేతల్లో చూపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దళితుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, అమలు చేసిన హామీలపై శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు.

**420 హామీలు.. ఆరు గ్యారెంటీలు ఎక్కడ?**
ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మాటల గారడీతో మభ్యపెట్టడం సరికాదని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను, ముఖ్యంగా దళితులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజల నుంచి ఓట్లు పొందిన కాంగ్రెస్ ప్రభుత్వం.. వాటి అమలులో ఎంతవరకు పురోగతి సాధించిందో ప్రజలకు వివరించాలని అన్నారు. దళితుల సంక్షేమంపై ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఆ వర్గానికి ఇచ్చిన హామీలను ప్రాధాన్యతతో అమలు చేయాలని కోరారు.

**వివక్షకు వ్యతిరేకంగా పోరాటం:**
దళిత ప్రజాప్రతినిధిపై వివక్ష చూపితే దళిత సంఘాలు, ప్రజలు చూస్తూ



ఊరుకోరని నాయకులు హెచ్చరించారు. దళితులపై దాడులు, అన్యాయాలు జరుగుతున్న సమయంలో ప్రభుత్వం స్పందించకుండా ఉండటం బాధాకరమన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రజాప్రతినిధులపై కక్షసాధింపు ధోరణి అవలంబించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. మాణిక్‌రావును సంగారెడ్డిలో జరిగిన ప్రభుత్వ కార్యక్రమానికి ఎందుకు ఆహ్వానించలేదో సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టమైన వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. జహీరాబాద్ ఎమ్మెల్యేను, దళిత సమాజాన్ని అవమానించినందుకు ముఖ్యమంత్రి వెంటనే క్షమాపణ చెప్పాలని కోరారు.

**ఎన్నికల్లో ప్రజలే సమాధానం చెబుతారు:**
దళితుల పట్ల వివక్ష, కక్షసాధింపు చర్యలు కొనసాగితే రాబోయే ఎన్నికల్లో దళితులు, బహుజనులు ఐక్యంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన సమాధానం చెబుతారని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. అధికారంలో ఉన్నామనే అహంకారంతో ప్రజా ప్రతినిధులను అవమానించడం మానుకోవాలని హితవు పలికారు. జహీరాబాద్ నియోజకవర్గ ప్రజల సమస్యలు, దళితుల హక్కులు, సంక్షేమ పథకాల అమలుపై ఎమ్మెల్యే మాణిక్‌రావు ప్రశ్నిస్తూనే ఉంటారని స్పష్టం చేశారు. ప్రజల తరఫున ప్రశ్నించే గొంతును అణచివేయాలని చూస్తే అది మరింత పెద్ద ప్రజా ఉద్యమానికి దారితీస్తుందని హెచ్చరించారు.

**వెంటనే స్పందించాలి:**
సీఎం రేవంత్‌రెడ్డి ఈ వ్యవహారంపై స్పష్టత ఇవ్వడంతో పాటు జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావుకు, దళిత సమాజానికి క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.ఈ డిమాండ్‌ను జహీరాబాద్ మున్సిపల్ కౌన్సిలర్లు ఎన్. రాజు, దీపక్ (అప్పి), బీఆర్ఎస్ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు బండి మోహన్, బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు రాకేష్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఎర్రోళ్ల శివప్ప, పట్టణ ప్రధాన కార్యదర్శి లవన్ సందీప్, ఉగ్గెలి మధు, పి. రాజు వెల్లడించారు.

## సంగారెడ్డి జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా కోశాధికారిగా ఎం. మారయ్య

- మారయ్యకు పూల సంతోష్ అభినందనలు...

**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 16:**
సంగారెడ్డి జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా కోశాధికారిగా ఎం. మారయ్య ఎన్నికైన సందర్భంగా బీజేపీ జహీరాబాద్ పట్టణ అధ్యక్షుడు పూల సంతోష్ ఆయనకు హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.బీజేపీ ఓబీసీ మోర్చా బలోపేతానికి మారయ్య కృషి చేయాలని, బీసీ వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ వారి హక్కుల కోసం మరింతగా పనిచేయాలని ఆకాంక్షించారు. అదేవిధంగా పార్టీ కార్యక్రమాలను



ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించాలని కోరారు. మారయ్య నాయకత్వంలో సంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా మరింత బలోపేతం కావాలని, పార్టీ అభివృద్ధికి ఆయన మరింత సేవలందించాలని పూల సంతోష్ ఆకాంక్షించారు.

## సంగారెడ్డి జిల్లా బీజేపీ ఓబీసీ నూతన కార్యవర్గం ఎన్నిక

**నారాయణఖేడ్ ఆగష్టు 16 వెలుతురు :**
మెదక్ జిల్లా :– నారాయణఖేడ్ నియోజకవర్గం లో తెలంగాణ రాష్ట్ర ఓబిసి అధ్యక్షుడు ఆనంద్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి సహకారంతో సంగారెడ్డి జిల్లా బిజెపి ఓబీసీ నూతన కార్యవర్గాన్ని సంగారెడ్డి జిల్లా ఓబీసీ అధ్యక్షులు కోణం విట్టల్ ఆదివారం ప్రకటించారు. సంగారెడ్డి జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులుగా ఎన్ అశోక్ పి సంగాకర్. గొల్ల ఆంజనేయులు ఆర్ శివ చందర్ అంబదాస్.. జిల్లా ప్రధాన కార్యదర్శులుగా కే శ్రీనివాస్ బి మల్లేశం.. జిల్లా కార్యదర్శులుగా సందీప్ గౌడ్ రాజ్ కుమార్ పగిడిమర్రి శ్రీకాంత్ జి రమేష్ ఎం మారయ్య.. సోషల్ మీడియా కన్వీనర్ గా 6 మల్లేశం. ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా కే శ్రీశైలం జె సతీష్ గౌడ్ వి రాములు కె సిద్ధిరాములు శివరాజ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. సంగారెడ్డి



జిల్లాలో భారతీయ జనతా పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు..

# పి.ఎల్.సి. ఫార్మ్ ల్యాండ్ అంతా బోగస్‌నా

- గుట్టలను ఆక్రమించి ఫార్మ్ ల్యాండ్ పేరుతో ప్రజలకు ఎర వేస్తున్నారన్న బీఎస్పీ నేత

**వెలుతురు నారాయణఖేడ్, ఆగష్టు 16:**
సంగారెడ్డి జిల్లా :– నారాయణఖేడ్ నియోజకవర్గం నాగల్‌గిద్ద మండలం కరస్‌గుత్తి గంగారాం తండా సమీపంలో గుట్టలను ఆక్రమించి నిర్మించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న పి.ఎల్.సి. ఫార్మ్ ల్యాండ్ వ్యవహారంపై నారాయణఖేడ్ బీఎస్పీ అధ్యక్షుడు ఎనుముల తుకారాం తీవ్ర ఆరోపణలు చేశారు. ఆదివారం ఫార్మ్ ల్యాండ్ ప్రాంతాన్ని సందర్శించి అక్కడికి వచ్చిన కొనుగోలు దారులతో మాట్లాడారు. ప్రజలను ఆకర్షించే పేర్లతో భూములను విక్రయిస్తూ మోసం చేస్తున్నారాని ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫార్మ్ ల్యాండ్‌లో గుంటల చొప్పున భూములను విక్రయిస్తూ, రైతుబంధు, రైతు బీమా వంటి పథకాల పేరుతో కొనుగోలుదారులను ఆకర్షిస్తున్నారని ఆరోపించారు. అయితే సంబంధిత భూములు గుట్టలపై ఉండటంతో సాగునీటి వనరులు అందుబాటులో లేవని, అలాంటి ప్రాంతాల్లో చెట్లు పెంచి భవిష్యత్తులో భారీ లాభాలు పొందవచ్చంటూ ప్రజలను నమ్మిస్తున్నారని విమర్శించారు.ఫార్మ్ ల్యాండ్ పేరుతో భూములను విక్రయించాలంటే భూమి వినియోగ మార్పిడి, లేఅవుట్ అనుమతులు, సంబంధిత రెవెన్యూ రికార్డులు, స్థానిక సంస్థల అనుమతులు, రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులకు సంబంధించిన నిబంధనలు పాటించాల్సి ఉంటుందని అన్నారు. సంబంధిత భూములు వ్యవసాయ భూములైతే వాటిని ఫార్మ్ ల్యాండ్ పేరుతో విక్రయించడానికి ఏమైనా ప్రత్యేక అనుమతులు ఉన్నాయా? అనే విషయాన్ని అధికారులు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. గుట్టలు, ప్రభుత్వ భూములు లేదా



ఇతరుల భూములను ఆక్రమించి ఉంటే వాటిపై హక్కులు ఎలా కల్పించారు? రిజిస్ట్రేషన్లు ఏ ఆధారాలతో జరుగుతున్నాయి? అని ఆయన ప్రశ్నించారు. భూముల రికార్డులు, పట్టాదారు పాస్‌బుక్లు, ఎన్‌కంబరెన్స్ వివరాలు, భూమి వినియోగం, లేఅవుట్ అనుమతులు తదితర అంశాలపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు.అమాయక ప్రజల డబ్బులు మునిగిపోకుండా చర్యలు తీసుకోవాలని, ఫార్మ్ ల్యాండ్ పేరుతో ప్రకటనలు చేసి ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లయితే, ముందుగా సంబంధిత శాఖలు పూర్తి స్థాయిలో తనిఖీ చేసి భూముల వాస్తవ స్థితిగతులను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. అనుమతులు లేకుండా విక్రయాలు జరుగుతున్నట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రజలు కష్టపడి సంపాదించిన డబ్బుతో భూములు కొనుగోలు చేస్తారు. భవిష్యత్తులో సమస్యలు రాకుండా అధికారులు ముందుగానే వాస్తవాలను బయటపెట్టాలి. పి.ఎల్.సి. ఫార్మ్ ల్యాండ్ కు అనుమతులు, భూముల అసలు స్వరూపం, రిజిస్ట్రేషన్లకు సంబంధించిన వివరాలను అధికారులు బహిర్గతం చేయాలి డిమాండ్ చేశారు.

### కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో

# ఘనంగా వాజ్‌పేయీ వర్ధంతి వేడుకలు

- ఘన నివాళులు అర్పించిన జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం..

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 16:**
భారత దేశ మాజీ ప్రధాన మంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయీ వర్ధంతి వేడుకలను ఆదివారం రోజున కరీంనగర్‌లోని ఎంపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం ముఖ్య అతిథిగా విచ్చేసి, వాజ్‌పేయీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి మాట్లాడారు.దేశం గర్వించదగిన గొప్ప నాయకుడు అటల్ బిహారీ వాజ్‌పేయీ అని జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం కొనియాడారు... దేశ సమగ్రతకు, అభివృద్ధికి వాజ్‌పేయీ అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. పోఖ్రాన్ అణు పరీక్షల ద్వారా దేశాన్ని శక్తివంతమైన దేశాల సరసన నిలిపారని, స్వర్ణ చతుర్భుజి, ప్రధాన్ మంత్రి గ్రామీణ సడక్ యోజన వంటి ప్రాజెక్టులతో



మౌలిక వసతుల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. రాజకీయాల్లో అత్యున్నత విలువలను పాటించిన అజాత శత్రువు అటల్జీ అని, పార్టీలకు అతీతంగా అందరి గౌరవాన్ని అందుకున్న గొప్ప పరిపాలనాదక్షుడని వక్తలు కొనియాడారు. వాజ్ పాయ్ చూపిన బాటలో నడవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాసరావు, యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు నేరెళ్ల ప్రవీణ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు సంఘ నరేష్, కిసాన్ మోర్చా అధ్యక్షులు మోతే గంగారెడ్డి , కోశాధికారి వైద రామానుజం , నాయకులు ముత్యాల జగన్ రెడ్డి , నక్క ప్రమోద్ , గడ్డం అరుణ్ , దయ్యాల మల్లేశం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని వాజ్‌పేయీకి తమ నివాళులు అర్పించారు.



## విజయదుర్గ కాలనీలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 16:**
కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 21వ డివిజన్ విద్యానగర్ విజయదుర్గ కాలనీలో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ గారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలోని ప్రతి డివిజన్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన ప్రాంతాలను గుర్తించి దశలవారీగా సీసీ రోడ్లు, డ్రైనేజీ తదితర అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.విజయదుర్గ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణంతో స్థానిక ప్రజలకు రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారనున్నాయని, కాలనీ అభివృద్ధికి అవసరమైన ఇతర మౌలిక వసతుల కల్పనకు కూడా కృషి చేస్తామని మేయర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు, స్థానిక కార్పొరేటర్ వరాల నర్సింగమ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మున్సిపల్ అధికారులు,



స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సభలో జిల్లాకు నిధులేవి?

- సింగూరు ఎండిపోతుంటే.. తాగునీటిపై మౌనం ఎందుకు?
- రూ.4,267 కోట్ల సంగమేశ్వర–బసవేశ్వర ప్రాజెక్టు పనులు ఎప్పుడు ప్రారంభిస్తారు?
- పనులు మొదలు పెట్టకపోతే ఎమ్మెల్యే మాణిక్‌రావు ఆధ్వర్యంలో భారీ పాదయాత్ర...
- జహీరాబాద్ నియోజకవర్గం మాజీ ప్రజా ప్రానిధులు ఫైర్...

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 16:**
సంగారెడ్డి జిల్లాకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వస్తున్నారంటే అభివృద్ధి పనులకు భారీగా నిధులు కేటాయిస్తారని జిల్లా ప్రజలు ఆశించారని, అయితే ముఖ్యమంత్రి పర్యటనలో జిల్లాకు ఎలాంటి ప్రత్యేక నిధుల ప్రకటన లేకపోవడం తీవ్ర నిరాశకు గురిచేసిందని మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ అన్నారు.
జహీరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండప్ప, మాజీ ఆత్మ చైర్మన్ విజయ్‌కుమార్, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు తట్టు నారాయణ, ఝరాసంగం మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశం, కోహీర్ మండల పార్టీ అధ్యక్షుడు నర్సింలు తదితర నియోజకవర్గ ముఖ్య నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లాలు, నియోజకవర్గాలు, గ్రామాలు, మున్సిపాలిటీలకు వెళ్లిన ప్రతిసారీ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించేవారని నాయకులు గుర్తుచేశారు. అదే తరహాలో సీఎం రేవంత్‌రెడ్డి సంగారెడ్డి జిల్లాకు వస్తున్న నేపథ్యంలో జిల్లా ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని తెలిపారు. అయితే ముఖ్యమంత్రి సభలో జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలకు పరిష్కారం చూపేలా ఎలాంటి నిధుల ప్రకటన లేకపోవడం బాధాకరమన్నారు. గతంలో సీఎం రేవంత్‌రెడ్డి జహీరాబాద్‌కు వచ్చినప్పటికీ ఎలాంటి ప్రత్యేక నిధులు ప్రకటించకుండా వెళ్లారని, ఈసారి కూడా అదే పరిస్థితి పునరావృతమైందని ఆరోపించారు.

**ప్రజా కార్యక్రమమా.. కాంగ్రెస్ సభా?**
ప్రజల సొమ్ముతో నిర్వహించిన ప్రభుత్వ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభగా మార్చుకున్నారని బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా విమర్శించారు. "సొమ్మొకరిది.. సోకొకరిది" అన్న చందంగా సభ నిర్వహించారని ఆరోపించారు. కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించి ఉంటే తమకు ఎలాంటి అభ్యంతరం ఉండేది కాదన్నారు. జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల ముఖ్య నాయకుల పేర్లు సభ వేదికపై బ్యానర్‌లో ఉన్నప్పటికీ వారికి కార్యక్రమంపై సరైన సమాచారం ఇవ్వలేదని ఆరోపించారు. బ్యానర్‌పై జిల్లాలోని శాసన సభ్యులు, బీజేపీ ముఖ్య నాయకుల పేర్లు ఉన్నప్పటికీ వేదికపై మాత్రం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలే కనిపించారని విమర్శించారు. ప్రజాప్రతినిధులకు తగిన ప్రాధాన్యం ఇవ్వకుండా ప్రభుత్వ కార్యక్రమాన్ని రాజకీయ సభగా మార్చారని మండిపడ్డారు.

**సింగూరు ఎండిపోతుంటే.. తాగునీటిపై మౌనం:**
సంగారెడ్డి జిల్లాకు ప్రధాన నీటి వనరుగా ఉన్న సింగూరు ప్రాజెక్టు పరిస్థితిపై నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. సింగూరు ప్రాజెక్టు నీటిమట్టం ఇదే విధంగా తగ్గుతూ పోతే మరికొద్ది రోజుల్లో ప్రాజెక్టు ప్రాంతంలో క్రికెట్ ఆడే పరిస్థితి వస్తుందేమోనని ఎద్దేవా చేశారు. ఇప్పటికే జిల్లాలోని అనేక ప్రాంతాల్లో తాగునీటి సరఫరా వారానికి ఒక్కరోజుకే పరిమితమైందని, ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇంతటి తీవ్రమైన నీటి సమస్య ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి సభలో సింగూరు ప్రాజెక్టు గురించి, జిల్లా ప్రజల తాగునీటి సమస్య పరిష్కారంపై ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం దురదృష్టకరమన్నారు. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.



**రూ.4,267 కోట్ల సంగమేశ్వర–బసవేశ్వర ప్రాజెక్టు ఏమైంది?**
సంగారెడ్డి, జహీరాబాద్, నారాయణఖేడ్, అందోల్ ప్రాంతాల రైతులకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం సుమారు రూ.4,267 కోట్లతో సంగమేశ్వర–బసవేశ్వర ప్రాజెక్టును చేపట్టిందని నాయకులు తెలిపారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని చేపట్టిన ఈ ప్రాజెక్టు పనులను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని వారు ఆరోపించారు. రైతులకు సాగునీరు అందించే ప్రాజెక్టును ఎందుకు ఆపారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. "జిల్లా రైతులు, ప్రజలు ఏం పాపం చేశారు? రైతులకు సాగునీరు అందించే ప్రాజెక్టు పనులను ఎందుకు నిలిపివేశారు?" అని నిలదీశారు. సంగమేశ్వర–బసవేశ్వర ప్రాజెక్టు పూర్తయితే వేలాది ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు జిల్లా ప్రజల తాగునీటి సమస్యకు కూడా కొంతవరకు ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే తన పాలనా కాలంలో సగం సమయం పూర్తి చేసుకుందని, మిగిలిన కాలంలోనైనా ప్రభుత్వం కళ్లు తెరిచి ప్రాజెక్టు పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

**పనులు ప్రారంభించకపోతే భారీ పాదయాత్ర:**
సంగమేశ్వర–బసవేశ్వర ప్రాజెక్టు పనులను ప్రభుత్వం వెంటనే ప్రారంభించకపోతే జహీరాబాద్‌లోని సంగమేశ్వర ఆలయం నుంచి స్థానిక ఎమ్మెల్యే మాణిక్‌రావు ఆధ్వర్యంలో భారీ పాదయాత్ర చేపట్టేందుకు కార్యాచరణ ప్రారంభిస్తామని నాయకులు హెచ్చరించారు. రైతులు, ప్రజలను పెద్దఎత్తున సమీకరించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని స్పష్టం చేశారు. జిల్లాకు ప్రత్యేకంగా అభివృద్ధి నిధులు కేటాయించాలని, సింగూరు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, సంగమేశ్వర–బసవేశ్వర ప్రాజెక్టు పనులను తిరిగి ప్రారంభించి రైతులను ఆదుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డిని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లపై ముఖ్యమంత్రి త్వరలోనే స్పష్టమైన సమాధానం ఇస్తారని ఆశిస్తున్నామని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కేతకీ సంగమేశ్వర ఆలయ చైర్మన్లు నీలా వెంకటేశం, నరసింహగౌడ్, సర్పంచులు మచ్చేందర్, సోహెల్, కౌన్సిలర్లు మహిపాల్ యాదవ్, విశ్వేశ్వర్, నాయకులు పురుషోత్తంరెడ్డి, చిన్నారెడ్డి, గణేష్, శశివర్ధన్‌రెడ్డి హాజరయ్యారు.

# సీఎం రేవంత్‌రెడ్డి మాటలన్నీ అబద్ధాలే

- ప్రజాధనంతో సభలు పెట్టి కేసీఆర్, హరీశ్‌రావుపై విమర్శలా?
- సంగారెడ్డి సభలో ఒక్క పైసా కూడా జిల్లాకు ఇవ్వలేదు...
- రేవంత్‌ది పాలనా? వ్యక్తిగత విమర్శలా? ఎమ్మెల్యే మాణిక్‌రావు ధ్వజం...

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 16:**

స్వాతంత్ర్య దినోత్సవం రోజున కూడా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అబద్ధాలు మాట్లాడారని, ప్రజాధనంతో సభలు నిర్వహించి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావుపై వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు మండిపడ్డారు. సంగారెడ్డిలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ అపర భగీరథుడిలా ఇంటింటికీ తాగునీరు అందించారని, రేవంత్‌రెడ్డికి రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లే విధానమే లేదని విమర్శించారు. బూతులు, వ్యక్తిగత విమర్శలు చేయడం తప్ప రాష్ట్రానికి ఉపయోగపడే ఒక్క పని కూడా చేయలేదని ఆరోపించారు.

**రేషన్ కార్డులపై గొప్పలు ఎందుకు?**

రేషన్ కార్డుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోందని మాణిక్‌రావు విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో 6.47 లక్షల రేషన్ కార్డులు ఇచ్చినట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శాసనమండలిలోనే చెప్పారని గుర్తుచేశారు. రేషన్ కార్డులపై ముఖ్యమంత్రి, మంత్రుల ఫొటోలు ఎందుకు వేస్తున్నారని ప్రశ్నించారు.సన్నబియ్యం పంపిణీ తమ గొప్పగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం చేసుకోవడం సరికాదన్నారు. సన్నబియ్యానికి బ్రాండ్ అంబాసిడర్ కేసీఆర్ అని, రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించింది కూడా కేసీఆర్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు.

**వ్యవసాయాన్ని పండగ చేశామనడం హాస్యాస్పదం:**

రాష్ట్రంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని చెప్పుకుంటున్న ప్రభుత్వం కనీసం 12 గంటల విద్యుత్ కూడా ఇవ్వడం లేదని అధికారులే చెబుతున్నారని మాణిక్‌రావు ఆరోపించారు. రైతులను కంటిమీద కునుకు లేకుండా ఇబ్బందులకు గురిచేస్తూ వ్యవసాయాన్ని పండగ చేశామని సీఎం చెప్పడం హాస్యాస్పదమన్నారు.రైతు రుణమాఫీని హామీ ఇచ్చిన విధంగా పూర్తి చేయలేదని విమర్శించారు. కేసీఆర్ రెండు సంవత్సరాల్లో ఇచ్చిన రైతుబంధు నిధులతో పోలిస్తే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన రైతుభరోసా నిధులే తక్కువగా ఉన్నాయని అన్నారు. ధాన్యానికి బోనస్‌ను బోగస్‌గా మార్చి ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోందని విమర్శించారు. యూరియా కోసం యాప్ తీసుకొచ్చి రైతుల కష్టాలను మరింత పెంచారని, ఆ యాప్ వల్ల రైతులు సంతోషంగా ఉన్నారా? అని ప్రశ్నించారు.

**2 లక్షల ఉద్యోగాలు ఏవీ?**

నిరుద్యోగ యువతను సీఎం రేవంత్‌రెడ్డి మోసం చేశారని మాణిక్‌రావు ఆరోపించారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాలు ఎక్కడ? నిరుద్యోగ భృతి ఏమైంది? రాజీవ్ యువవికాసం ఎక్కడ? అని ప్రశ్నించారు. నిరుద్యోగులు తమ హక్కుల గురించి ప్రశ్నిస్తే వారిని నిర్బంధిస్తున్నారని ఆరోపించారు. విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలోనూ ప్రభుత్వం మాట తప్పిందన్నారు.

**సిగాచి బాధిత కుటుంబాలకు కోటి ఎక్కడ?**

సిగాచి పరిశ్రమలో మృతిచెందిన కార్మికుల కు టుంబాలకు ఒక్కొక్కరికి రూ.కోటి పరిహారం ఇస్తామని సీఎం ప్రకటించినప్పటికీ ఆ హామీని కూడా అమలు చేయలేకపోయారని మాణిక్‌రావు విమర్శించారు. మాటకు కట్టుబడని సీఎం.. మాట ఇస్తే తప్పేది లేదని చెప్పడం ప్రజలను మభ్య పెట్టడమేనన్నారు. రాష్ట్రంలో రోడ్లు అధ్వానంగా మారినా వాటిని మరమ్మతు చేసే పరిస్థితి లేదని విమర్శించారు.

**సంగారెడ్డికి వచ్చి ఒక్క పైసా ఇవ్వలేదు:**

సీఎం రేవంత్‌రెడ్డి సంగారెడ్డి జిల్లాకు వచ్చి వ్యక్తిగత విమర్శలు చేసి వెళ్లారు తప్ప జిల్లాకు ఒక్క పైసా కూడా ప్రత్యేకంగా ఇవ్వలేదని మాణిక్‌రావు ఆరోపించారు. సింగూరు ప్రాజెక్టును ఎండబెట్టిన ఘనత కూడా రేవంత్‌రెడ్డిదేనని విమర్శించారు. కల్యాణలక్ష్మి పథకాన్ని ఎత్తివేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు.

**క్షుద్రపూజల ఆరోపణలపై ఫైర్:**

మాజీ మంత్రి హరీశ్‌రావుపై సీఎం రేవంత్‌రెడ్డి క్షుద్రపూజల ఆరోపణలు చేయడాన్ని ఎమ్మెల్యే మాణిక్‌రావు తీవ్రంగా తప్పుబట్టారు. ఇది నవీన యుగమని, ముఖ్యమంత్రి మాత్రం రాతియుగంలో ఉన్నట్టుగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. "క్షుద్రపూజలు చేసే రేవంత్‌రెడ్డి సీఎం అయ్యారా?" అని ప్రశ్నించారు. సీఎం హోదాలో ఉండి ఇలాంటి మాటలు మాట్లాడడంపై ప్రజలు చర్చించుకుంటున్నారని అన్నారు. ప్రజల తరఫున సమస్యలను ప్రశ్నిస్తున్నందుకే హరీశ్‌రావు, కేటీఆర్‌పై సీఎం తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి ఎన్ని ఆరోపణలు చేసినా ప్రజల మద్దతు బీఆర్ఎస్‌కే ఉందన్నారు. మహిళలకు ఒక్క చీర ఇచ్చి దానినే పెద్ద విజయంగా ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి ఇది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) యుగమనే విషయాన్ని మరిచిపోయి రాష్ట్రాన్ని రాతియుగం వైపు తీసుకెళ్లేలా క్షుద్రపూజలంటూ మాట్లాడుతున్నారని అన్నారు. ప్రజలు అన్నీ అర్థం చేసుకునే కాలమిదని, సీఎం వ్యాఖ్యలు జోకర్ మాటల్లా ఉన్నాయని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.




**జహీరాబాద్ హామీలను మరిచారు:**

హరీశ్‌రావు ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తుంటే రేవంత్‌రెడ్డి ఓర్వలేకపోతున్నారని మాణిక్‌రావు అన్నారు. "బట్ట గాల్చి మీదేస్తే అబద్ధం నిజం కాదు" అని వ్యాఖ్యానించారు.జహీరాబాద్‌కు గతంలో ఎన్నో హామీలు ఇచ్చి మాట తప్పిన వ్యక్తి రేవంత్‌రెడ్డి అని ఆరోపించారు. సీఎం మాటలను ప్రజలు ఎవరూ విశ్వసించడం లేదన్నారు.

**ప్రజలు తగిన గుణపాఠం చెబుతారు:**

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే దళితుడనే విషయాన్ని కూడా రేవంత్‌రెడ్డి అవమానిస్తున్నారా? అని మాణిక్‌రావు ప్రశ్నించారు. సీఎం పదవిలో ఉన్న విషయాన్ని మరిచి ఇంకా పీసీసీ అధ్యక్షుడిలాగే మాట్లాడుతున్నారని విమర్శించారు. సీఎం తన అన్నదమ్ములను చూసుకోవడంపైనే దృష్టి పెట్టారని, నిరుద్యోగులు, రైతులు, విద్యార్థులు, సామాన్య ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అన్ని వర్గాల ప్రజలను వంచించిన రేవంత్‌రెడ్డికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని ఎమ్మెల్యే మాణిక్‌రావు హెచ్చరించారు.

## పాపన్న గౌడ్ 376 వ జయంతి వారోత్సవాలను గ్రామ గ్రామాన జయప్రదం చేయాలి



- ఆగస్టు 18న జనగామ జిల్లాకు పాపన్న గౌడ్ పేరు పెట్టలి
- లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా దశలవారీగా ఉద్యమం
- టీజీఏస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 16:**

దళిత, బహుజన విప్లవ వీరుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ జయంతి వారోత్సవాలను ఆగస్టు 18 నుంచి 25వ తేదీ వరకు గ్రామ గ్రామాన, దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించి జయప్రదం చేయాలని TGS JAC రాష్ట్ర చైర్మన్, మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్ పిలుపునిచ్చారు. పాపన్న గౌడ్ విగ్రహాలు ఉన్న ప్రాంతాల్లో విగ్రహాల వద్ద, విగ్రహాలు లేని ప్రాంతాల్లో పాపన్న గౌడ్ చిత్ర పటాలను ఏర్పాటు చేసి జయంతి వేడుకలు నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ప్రజలతో పాటు బడుగు బలహీన వర్గాల ప్రజలను భాగస్వాములను చేసి జయంతి వారోత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సుమారు 350 సంవత్సరాల క్రితమే రాచరిక పాలన, భూస్వామ్య పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా, మతోన్మాదం, అధిక పన్నుల వసూళ్లు, దోపిడీ, అణిచివేతకు వ్యతిరేకంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాడారని నర్సాగౌడ్ పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలను ఐక్యం చేసి, మొఘల్ పాలకుల ఆధిపత్యాన్ని సవాల్ చేసి రాజ్యాధికారాన్ని సాధించిన గొప్ప యోధుడు పాపన్న గౌడ్ అని కొనియాడారు.పాపన్న గౌడ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలను కలుపుకొని ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం, సమానత్వం, అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం సంఘటితంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. బడుగు బలహీన వర్గాలు రాజ్యాధికారంలో భాగస్వామ్యం సాధించినప్పుడే పాపన్న గౌడ్‌కు నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందని అన్నారు. అదేవిధంగా జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలన్న డిమాండ్‌ను ప్రభుత్వం ఆగస్టు 18 లోపు అమలు చేయాలని నర్సాగౌడ్ డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో జనగామ జిల్లాకు పాపన్న పేరు పెడతామని తెలిపారు అలాగే గీత కార్మికులకు ప్రమాద బీమా 10 లక్షలకు పెంచుతామని, గౌడ కులస్తుల సమస్యలను పరిష్కరిస్తాం అని హామీలు ఇచ్చారు కానీ ప్రభుత్వం వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినప్పటికీ ఇచ్చిన ఆమీలను అమలు చేయలేదు. కావున ఆగష్టు 18 న ట్యాంక్ బాండ్ పై పాపన్న గౌడ్ విగ్రహాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆవిష్కరణ చేస్తున్న సందర్భంగా జనగామ జిల్లాకు పాపన్న జనగామ జిల్లాగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాం. అలాగే వెంటనే ఇచ్చిన హామీలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా ఆందోళన కార్యక్రమాలను చేపట్టి హామీలు అమలు చేసే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు.

## చేవెళ్ల మండల కార్యాలయంలో POB జాబితాల పరిశీలన



**రంగారెడ్డి జిల్లా వెలుతురు ఆగస్టు 16:**

రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయి తనిఖీల అనంతరం లోపరహిత జాబితా సిద్ధం చేయాలి – అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి గౌరవ రెవెన్యూ శాఖ మంత్రి గారి సమీక్షా సమావేశం నేపథ్యంలో చేవెళ్ల మండల తహసీల్దార్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీ చంద్రా రెడ్డి గారు ఈరోజు పర్యటించి నిషేధిత ఆస్తుల (POB) జాబితాపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మండల పరిధి లోని పాత POB జాబితా మరియు సవరించిన POB జాబితాను అదనపు కలెక్టర్ పరిశీలించారు. గ్రామాల వారీగా జాబితాల్లో ఉన్న వివరాలను సంబంధిత రెవెన్యూ రికార్డులతో సరిపోల్చి, ప్రతి ఆస్తికి సంబంధించిన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.POB జాబితాలో ఎలాంటి పొరపాట్లు, అనవసరమైన చేర్పులు లేదా అర్హత లేని ఆస్తుల వివరాలు ఉండకుండా రికార్డుల ఆధారంగా పూర్తి స్థాయిలో ధృవీకరణ చేపట్టాలని సూచించారు. కేవలం కార్యాలయ రికార్డుల పరిశీలనకే పరిమితం కాకుండా, అవసరమైన సందర్భాల్లో క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించి వాస్తవ పరిస్థితులను నిర్ధారించిన అనంతరం తుది జాబితాను రూపొందించాలని స్పష్టం చేశారు.పాత జాబితా, సవరించిన జాబితా మధ్య ఉన్న వ్యత్యాసాలను పరిశీలించి, సంబంధిత దస్తావేజులు, రిజిస్ట్రర్లు, రెవెన్యూ రికార్డులు మరియు ఇతర ఆధారాలను సమగ్రంగా పరిశీలించాలని అధికారులకు సూచించారు. ప్రతి ఎంట్రీకి సంబంధించి సరైన ఆధారాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రభుత్వ భూములు, నిషేధిత ఆస్తులు మరియు ఇతర సంబంధిత భూముల వివరాల విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, తుది POB జాబితా వాస్తవాలు, పకడ్బందీ రికార్డు పరిశీలన మరియు క్షేత్రస్థాయి ధృవీకరణ ఆధారంగా లోపరహితంగా ఉండేలా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.అనంతరం సంబంధిత రెవెన్యూ అధికారులతో జాబితా తయారీ పురోగతిని సమీక్షించిన అదనపు కలెక్టర్, నిర్దేశిత మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రక్రియను పూర్తి చేసి తుది లోపరహిత POB జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా చేవెళ్ళ ఆర్డీఓ పార్థసింహ రెడ్డి, రెవెన్యూ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణకు బహుజనులు పెద్దఎత్తున తరలిరావాలి

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 16:**


బడుగు ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడ్డ వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగోని బాలరాజ్ గౌడ్ అన్నారు. ఈ నెల 18న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ట్యాంక్ బండ్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా విగ్రహాన్ని ఆవిష్కరించనున్న నేపథ్యంలో చిక్కడపల్లిలోని బీసీ పొలిటికల్ ఫ్రంట్ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలగోని బాలరాజ్ గౌడ్ మాట్లాడుతూ బహుజనుల ఆకాంక్షకు కుల వృత్తులందరిని కలుపుకొని వారి అభివృద్ధి కోసం పోరాటం చేసిన వ్యక్తి సర్వాయి పాపన్న అని కొనియాడారు. సర్వాయి పాపన్న చరిత్ర భవిష్యత్ తరాలకు తెలిసే విధంగా ఆయన విగ్రహ ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ హైదరాబాద్ నడిబొడ్డున భూమి పూజ చేసిన ఏడాదిలోపే విగ్రహాన్ని ఏర్పాటు చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. నేడు బీసీల అభ్యున్నతి కోసం ప్రతి బీసీ బిడ్డ పాపన్న స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పాపన్న ఆశయ సాధన కోసం నేటి యువత పాటుపడాలని పిలుపునిచ్చారు. ఎన్నికల మేనిఫెస్టోలో జనగామ జిల్లాకు 'సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జిల్లా'గా పేరు పెడతామని ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలంతా ఒకే తాటిపైకి వచ్చి, ఐక్యతను చాటేలా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ ఫ్రంట్ నాయకులు అయిలి వెంకన్న గౌడ్, అంబాల నారాయణ గౌడ్, భైరి శేఖర్ గంగపుత్ర, దుర్గయ్య గౌడ్, సింగం నగేష్ గౌడ్, గడ్డమీది విజయ్ కుమార్, దామోదర్ గౌడ్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.



## బొడ్డు స్వామిగౌడ్–శోభ కుమార్తె వివాహానికి హాజరైన పల్లె రవికుమార్

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 16:**

హైదరాబాద్ లోని బొమ్మిడి నాగిరెడ్డి ఫంక్షన్ హాల్ జరిగిన బొడ్డు స్వామి గౌడ్ శోభ క్క కుమార్తె భవాని హరీష్ గౌడ్ వివాహానికి హాజరైన మాజీ గీత కార్మిక కార్పరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన్నారు ఉజ్వల రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు బొడ్డు నాగరాజు గౌడ్ బిజెపి కార్మిక విభాగం (లేబర్) సెల్ జిల్లా కో కన్వీనర్ మాదగోని నరేందర్ గౌడ్.మాదగోని వాసు గౌడ్ ఎం.డి సాజిద్ తదితరులు పాల్గొన్నారు.



## తాళ్ల పూసపల్లి నుంచి తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు.. సమ్మయ్య గౌడ్‌కు శుభాకాంక్షలు

**కేసముద్రం వెలుతురు ఆగస్టు 16:**

కాంగ్రెస్ పార్టీ కేసముద్రం కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా చిలువేరు సమ్మయ్య గౌడ్ నియమితులైన సందర్భంగా తాళ్ల పూసపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, సమ్మయ్య గౌడ్ అభిమానులు పెద్ద సంఖ్యలో కేసముద్రంలోని ఆయన నివాసానికి చేరుకుని ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. సమ్మయ్య గౌడ్ నాయకత్వంలో మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని, గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు కార్యకర్తలంతా ఐక్యంగా పనిచేస్తామని వారు పేర్కొన్నారు. అనంతరం సమ్మయ్య గౌడ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ,నరేటి కొమురయ్య, గ్రామ కార్యదర్శి శీలం యకన్న, మాజీ సర్పంచ్ కందుకూరి దాసు ,వార్డ్ మెంబెర్స్, పెటేరు వెంకన్న, బండి అశోక్,విలసాగరం అనిల్, యూత్ అధ్యక్షులు గొండ్యాల శ్రీను,సీ



నియర్ నాయకులు రాచర్ల రాములు, బోయిని ఉప్పలయ్య, కాలేరు రామ్మూర్తి ,చేవుగోని ఉప్పల్లయ్య, వల్లాల రవి, గొడిశాల సైదులు, గౌండ్ల కళ్యాణ్, నరేటి విజయ్, వల్లాల రాజేందర్, శ్రావణ్, పాల్గొన్నారు.




## గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాల్లో ఇద్దరు బీసీలకు అవకాశం కల్పించాలి

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి లేఖ రాసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 16:**

సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తామని పదే పదే చెబుతున్న కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ మాటకు కట్టుబడి ఉండాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా త్వరలో నవంబర్ 14న ఖాళీ అవుతున్న గవర్నర్ కోట మూడు ఎమ్మెల్సీల్లో జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు ఇద్దరికి అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి కి రేవంత్ రెడ్డికి లేఖ రాసినట్లు ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.గతంలో ఎమ్మెల్యే,ఎంపీ ఎన్నికల్లో బీసీలకు డబ్బులు లేవనే సాకుతో బీఫాం లు నిరాకరించారని ఇప్పుడు మీ చేతిలో ఉన్న ఎలాంటి డబ్బులు ఖర్చు కానీ గవర్నర్ కూడా ఎమ్మెల్సీలు నవంబర్ 14న గోరేటి వెంకన్న,బసవరాజు సారయ్య, బొగ్గరపూ దయానంద్ ఈ ముగ్గురు పదవీకాలం మరో మూడు నెలల్లో ముగుస్తుందని నిజంగా కాంగ్రెస్ పార్టీకి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే ఖాళీ అయ్యే ఆ స్థానాల్లో ఇద్దరు బీసీలకు అవకాశం కల్పించి సామాజిక న్యాయం పాటించాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానికి లింగం గౌడ్ విజ్ఞప్తి చేశారు.



# టీజీఎండీసీ ఎండీ గారి 3 రోజుల గడువు ముగిసింది సమస్యలు మాత్రం పరిష్కారం కాలేదు!

- **ఇసుక కాంట్రాక్టర్ల అక్రమ వసూళ్లపై తక్షణ చర్యలు తీసుకోవాలి**
- **వివిధ లారీ ఓనర్స్ అసోసియేషన్‌ల నాయకులు సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై చర్చ**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 16:**

ఇసుక ర్యాంప్‌లలో కాంట్రాక్టర్లు లోడింగ్ పేరుతో అక్రమంగా డబ్బులు వసూలు చేయడం, అలాగే ఆంధ్రప్రదేశ్ నుంచి అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్న అంశాలపై టీజీఎండీసీ ఎండీ గారిని సమస్యలను పరిష్కరించాలని కోరడం జరిగింది.ఇసుక ర్యాంప్‌లలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అర్ధరాత్రి సమయంలో లోడింగ్ చేస్తున్నారని, అటువంటి చర్యలకు పాల్పడుతున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది.అదేవిధంగా సంగారెడ్డి/పటాన్‌చెరువు ప్రాంతాల నుంచి వస్తున్న ఫిల్టర్ ఇసుక అక్రమ రవాణాపై తక్షణ చర్యలు తీసుకోవాలని, అక్రమ ఫిల్టర్ యూనిట్లపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేయడం జరిగింది. మంగళవారం నిర్వహించిన నిరసన కార్యక్రమం సందర్భంగా మూడు రోజుల్లో సమస్యలకు పరిష్కారం చూపిస్తామని టీజీఎండీసీ ఎండీ గారు హామీ ఇచ్చారు. అయితే, ఆ గడువు ముగిసినా ఇప్పటి వరకు సమస్యల పరిష్కారానికి ఎలాంటి కార్యాచరణ చేపట్టకపోవడంతో, ఈరోజు ఆటోనగర్‌లో లారీ యజమానులు, వివిధ అసోసియేషన్‌ల నాయకులు సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది.

సమావేశంలో పాల్గొన్న నాయకులు

- **ఆటోనగర్ ఇసుక లారీ యజమానుల సంఘం అధ్యక్షుడు – సుర్వీ రాజ్ గౌడ్**
- **పెద్ద అంబర్‌పేట్ ఇసుక లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు – భాస్కర్ గౌడ్**
- **కొత్తపేట బిల్డింగ్ మెటీరియల్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు – నర్రి వెంకన్న**
- **తో పాటు వివిధ లారీ ఓనర్స్ అసోసియేషన్‌ల నాయకులు, సభ్యులు పాల్గొని సమస్యలపై చర్చించారు.**
- **లారీ యజమానుల సమస్యల పరిష్కారం కోసం తదుపరి చేపట్టాల్సిన కార్యాచరణపై త్వరలో నిర్ణయం ప్రకటించడం జరుగుతుందని నాయకులు తెలిపారు.**
- **ఇసుక లారీ యజమానుల ప్రధాన డిమాండ్లు**
- **లోడింగ్ పేరుతో ఇసుక రీచ్‌లలో జరుగుతున్న అక్రమ వసూళ్లను వెంటనే అరికట్టాలి!**
- **విజయవాడ, రాజమండ్రి, కర్నూలు ప్రాంతాల నుంచి జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవడానికి ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపాలి!**
- **పటాన్‌చెరువు ప్రాంతంలోని ఫిల్టర్ ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలి. అక్రమ ఫిల్టర్ యూనిట్లపై చర్యలు తీసుకుని మూసివేయాలి!**
- **టీజీఎండీసీ రీచ్‌లలో ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే లోడింగ్ నిర్వహించాలి!**
- **అర్ధరాత్రి లోడింగ్‌ను వెంటనే నిలిపివేయాలి!**
- **రాత్రిపూట లోడింగ్ వల్ల అక్రమాలకు అవకాశం పెరగడంతో పాటు ప్రమాదాలు జరిగి మనుషులు, మూగజీవాలు ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి.**
- **డెలివరీ అడ్రస్ విషయంలో పోలీసుల అత్యుత్సాహాన్ని అరికట్టాలి!**
- **చట్టబద్ధంగా ఇసుక రవాణా చేస్తున్న లారీ యజమానులు, డ్రైవర్లను అనవసరంగా ఇబ్బంది పెట్టడం నిలిపివేయాలి.**
- **ఇకనైనా ప్రభుత్వం స్పందించాలి!**
- **మా న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి.**


















- లారీ యజమానుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఇచ్చిన హామీలను అమలు చేయాలి.
- సమస్యలు పరిష్కారం అయ్యే వరకు ఐక్యంగా పోరాటం కొనసాగిస్తాం.
- లారీ యజమానుల ఐక్యతే మా బలం!

# మీ స్మార్ట్‌ఫోన్‌ను రక్షించుకోండి!

## ఫోన్ దొంగిలించబడినా,

## మీ డేటా, సిమ్ & UPI సురక్షితంగా ఉంటాయి!




దొంగిలించిన ఫోన్ | సిమ్ దుర్వినియోగం | UPI దుర్వినియోగం | లాక్ చేయండి. సురక్షితంగా ఉండండి.

**సమస్య వచ్చే వరకు వేచి ఉండకండి. ఇప్పుడే చర్యలు తీసుకోండి!**

### 1. మీ ఫోన్‌ను సురక్షితం చేయండి – ఇదే మొదటి రక్షణ

- **బలమైన లాక్ స్క్రీన్ పాస్‌వర్డ్ / PIN / ప్యాటర్న్ వాడండి**
  1234, 0000, DOB వంటి సింపుల్ PIN లను తప్పించండి.
- **బయోమెట్రిక్ లాక్ (ఫింగర్ ప్రింట్ / ఫేస్ అన్‌లాక్) ప్రారంభించండి**
  అదనపు భద్రత కోసం పాస్‌వర్డ్ కూడా పెట్టండి.
- **Find My Device ఆన్ చేయండి (Android) / Find My iPhone (iOS)**
  దూరంగా నుంచి ఫోన్‌ను కనుగొని, లాక్ చేయండి లేదా డిలీట్ చేయండి.
- **Google / Apple అకౌంట్ సెక్యూరిటీ ప్రారంభించండి**
  బలమైన పాస్‌వర్డ్ వాడండి మరియు 2FA (Two Factor Authentication) ఆన్ చేయండి.
- **సాఫ్ట్‌వేర్‌ను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయండి**
  భద్రతా లోపాలను నివారించడానికి రెగ్యులర్ అప్‌డేట్లు అవసరం.
- **ఫోన్‌ను ఎన్‌క్రిప్ట్ చేయండి**
  (Settings > Security > Encryption)
  దొంగిలించినా మీ డేటా సురక్షితంగా ఉంటుంది.

మీ ఫోన్
మీ డేటా
మీ భద్రత

### 2. మీ సిమ్‌ను రక్షించండి – దుర్వినియోగాన్ని ఆపండి

- **SIM లాక్ / PIN పెట్టండి**
  మొబైల్ సెట్టింగ్స్‌లో SIM PIN ప్రారంభించండి.
  (డిఫాల్ట్: 1234 – మార్చండి!)
- **PUK రక్షణ ప్రారంభించండి**
  మీ PUK కోడ్‌ను సురక్షితంగా ఉంచండి.
  SIM లాక్ అయినప్పుడు PUK అవసరం ఉంటుంది.
- **మీ నంబర్ నమోదు చేసుకోండి**
  మీ మొబైల్ నంబర్‌ను మీ ID ప్రూఫ్‌తో రిజిస్టర్ చేయండి.
- **సెక్యూర్ సిమ్ వాడండి**
  eSIM (అందుబాటులో ఉంటే) వాడండి.
  అదనపు భద్రత లభిస్తుంది.
- **వెంటనే రిపోర్ట్ చేయండి**
  SIM దుర్వినియోగం జరిగితే వెంటనే మీ సర్వీస్ ప్రొవైడర్‌కు కాల్ చేయండి లేదా యాప్ ద్వారా బ్లాక్ చేయండి.

### 3. మీ UPI ని సురక్షితం చేయండి – మోసాలను నివారించండి

- **UPI PIN పెట్టండి మరియు రెగ్యులర్‌గా మార్చండి**
- **UPI PIN, OTP, CVV, పాస్‌వర్డ్ ఎవరితోనూ షేర్ చేయవద్దు**
- **UPI యాప్‌లో SIM బైండింగ్ ప్రారంభించండి**
  (UPI యాప్స్ రిజిస్టర్ చేసిన సిమ్‌లో మాత్రమే పనిచేస్తాయి)
- **లింక్ చేసిన బ్యాంక్ అకౌంట్లు తనిఖీ చేయండి**
  అవసరంలేని అకౌంట్లను వెంటనే తొలగించండి.
- **ట్రాన్సాక్షన్ అలర్ట్స్ ప్రారంభించండి**
  Instant SMS / Email / App అలర్ట్స్ పొందండి.
- **రోజువారి ట్రాన్సాక్షన్ పరిమితి పెట్టండి**
- **విశ్వసనీయ UPI యాప్స్ మాత్రమే వాడండి**
  తెలియని లేదా నకిలీ యాప్స్ వాడవద్దు.
- **అనుమానం ఉంటే UPI యాప్‌లు Unlink / Uninstall చేయండి**

UPI
సురక్షితం
&
భద్రం

### 4. ఫోన్ దొంగిలించబడితే – వెంటనే చేయాల్సిన చర్యలు

- శాంతంగా ఉండండి, వేగంగా చర్యలు తీసుకోండి
- మరో ఫోన్ లేదా కంప్యూటర్ ఉపయోగించండి
- Find My Device / iCloud లో లాగిన్ అవ్వండి
- ఫోన్‌ను రిమోట్‌గా లాక్ చేయండి
- లాక్ స్క్రీన్‌పై మీ నంబర్ చూపించండి
- ఫోన్ డేటాను డిలీట్ చేయండి (అవసరమైతే)
- SIMను వెంటనే బ్లాక్ చేయండి
- పాస్‌వర్డ్‌లు మార్చండి – Google, Email, సోషల్ మీడియా, UPI, బ్యాంకింగ్
- పోలీసులకు ఫిర్యాదు చేయండి
  IMEI నెంబర్‌తో FIR నమోదు చేయండి.

ఫోన్
లాక్ చేయబడింది
ఈ పరికరం పోయింది.
దయచేసి సంప్రదించండి
98XXXXXXX
అత్యవసర కాల్

### 5. అదనపు భద్రతా చిట్కాలు

- మీ IMEI నంబర్ నోట్ చేసుకోండి
  Dial * #06# డయల్ చేసి సేవ్ చేసుకోండి
- బ్యాంకింగ్ / UPI కోసం Public Wi-Fi ఉపయోగించవద్దు
- తెలియని లింక్‌లపై క్లిక్ చేయవద్దు
- యాప్స్ అనుమతులను తరచుగా సమీక్షించండి
- సురక్షిత క్లౌడ్ బ్యాకప్ వాడండి
- Auto Lock (15 – 30 సెకన్లు) ప్రారంభించండి

### సురక్షిత స్థలం – అన్ని లాక్ చేయండి

ఫోన్ లాక్ చేయండి | SIM లాక్ చేయండి | UPI లాక్ చేయండి

**ఇప్పుడే లాక్ చేయండి. రేపు చింతలుండవు.**

### ముఖ్యమైన నంబర్లు

- SIM బ్లాక్ (అన్ని ఆపరేటర్లు)
  Airtel – 121 / Jio – 199 / Vi – 198 / BSNL – 1503
- సైబర్ క్రైమ్ సహాయ హెల్ప్‌లైన్
  1930
- జాతీయ అత్యవసర సేవ
  112

**మీ ఫోన్ స్మార్ట్‌గా ఉండాలి. మీరు ఇంకా స్మార్ట్‌గా ఉండాలి.**
**లాక్ చేయండి. రక్షించండి. సురక్షితంగా ఉండండి.**

S9 CONSULTING
అవగాహన ఈ రోజు, భద్రత రేపు.

**Mental Health, Drug Abuse, P. O. S. H మరియు Cyber Crime Prevention Trainings కోసం సంప్రదించండి Ashwin 98491 94366**

బలమైన లాక్ | సురక్షిత సిమ్ | UPI సురక్షిత UPI | తక్షణ చర్యలు | సురక్షిత భవిష్యత్

# 2027 జనాభా లెక్కల్లో OBC/SEBCల సమగ్ర గణనకు ప్రత్యేక కేటగిరీ ఏర్పాటు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

వెనుకబడిన వర్గాల వాస్తవ జనాభా, సామాజిక–ఆర్థిక పరిస్థితులకు సంబంధించిన విశ్వసనీయమైన సమాచారం అందుబాటులో ఉంటేనే రిజర్వేషన్లు, విద్య, ఉపాధి, సంక్షేమం, సమాన ప్రాతినిధ్యం వంటి విధానాలను సమర్థవంతంగా అమలు చేయడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

**OBC/SEBCలకు ప్రత్యేక కేటగిరీ అవసరం:**

SC, STలకు ప్రత్యేక కేటగిరీలు ఉన్నట్లుగానే జనాభా లెక్కల ప్రశ్నావళిలో OBC/SEBCలకు కూడా స్పష్టమైన ప్రత్యేక కేటగిరీని ఏర్పాటు చేయాలని మంత్రి కోరారు. కేవలం వ్యక్తులు తమ కులం పేరును నమోదు చేయడం ద్వారా OBC/SEBC గుర్తింపు అనంతరం అధికారిక వర్గీకరణపై ఆధారపడే పరిస్థితి రాకుండా ముందుగానే స్పష్టమైన విధానం రూపొందించాలని సూచించారు.

**SECC-2011లోని సమస్యలు పునరావృతం కాకూడదు:**

2011 సామాజిక–ఆర్థిక, కుల గణనలో కులాల పేర్లను ఓపెన్–ఎండెడ్ విధానంలో నమోదు చేయడం వల్ల స్పెల్లింగ్, స్థానిక పేర్లు, పర్యాయపదాలు, ఉపకులాలు, ఉచ్చారణలోని తేడాలతో అనేక రకాల కులపేర్లు నమోదైన విషయాన్ని మంత్రి ప్రస్తావించారు. 2027 జనాభా లెక్కల్లో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా ప్రమాణీకృత విధానాన్ని అవలంబించాలని కోరారు.

**తెలంగాణ SEEPC సర్వే అనుభవాన్ని పరిగణనలోకి తీసుకోవాలి:**

తెలంగాణలో నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే (SEEPC) 2024–25 ద్వారా ఇంటింటి స్థాయిలో నిర్మిత డేటా సేకరణ, కుల సమాచారాన్ని పద్ధతిగా నమోదు చేయడం, వెనుకబడిన వర్గాల వర్గీకరణలో అనుభవం లభించిందని మంత్రి పేర్కొన్నారు. ఈ అనుభవాలను జాతీయ స్థాయిలో 2027 జనాభా లెక్కల రూపకల్పనలో పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు.

**కేంద్ర ప్రభుత్వానికి మంత్రి చేసిన ప్రధాన సూచనలు:**

SC, STలతో పాటు OBC/SEBCలకు ప్రత్యేక కేటగిరీని జనాభా లెక్కల ప్రశ్నావళిలో చేర్చాలి.రాష్ట్రాల వారీగా సమగ్ర మాస్టర్ కుల డైరెక్టరీ రూపొందించాలి.కులాలు, సముదాయాలకు ప్రత్యేక డిజిటల్ కోడ్లు కేటాయించాలి.జాబితాలో లేని, వివాదాస్పదమైన లేదా స్థానికంగా గుర్తింపు పొందిన కులపేర్లను ప్రత్యేకంగా నమోదు చేసి ధృవీకరించే విధానం ఏర్పాటు చేయాలి.వ్యక్తి స్వయంగా ప్రకటించిన కులం, దానికి సంబంధించిన అధికారిక వర్గీకరణ రెండింటినీ డేటాలో భద్రపరచాలి.

కేవలం కులపేర్లను సేకరించకుండా, రిజర్వేషన్లు, ప్రాతినిధ్యం, విద్య, ఉపాధి, సంక్షేమం, సామాజిక–ఆర్థిక అభివృద్ధికి ఉపయోగపడే విశ్వసనీయమైన OBC/SEBC డేటాసెట్ రూపొందించాలి.

**సామాజిక న్యాయానికి కీలకం:**

దేశంలో సామాజిక న్యాయం, సమాన ప్రాతినిధ్యం, రిజర్వేషన్లు, విద్యా అభివృద్ధి, ఉపాధి అవకాశాలు, లక్ష్యిత సంక్షేమ కార్యక్రమాల రూపకల్పనకు విశ్వసనీయమైన కులవారీ జనాభా సమాచారం ఎంతో అవసరమని మంత్రి పేర్కొన్నారు. జనాభా లెక్కల దశలోనే విధానపరమైన స్పష్టత లేకపోతే, భవిష్యత్తులో ఆ డేటా వినియోగం కూడా ప్రభావితమయ్యే అవకాశం ఉందని తెలిపారు.కాబట్టి 2027 జనాభా లెక్కల ప్రక్రియ ప్రారంభమయ్యే ముందే OBC/SEBCల గణనకు సంబంధించి అవసరమైన పద్ధతులు, సాంకేతిక ప్రమాణాలు, డేటా రక్షణ చర్యలను అమలు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రధానమంత్రిని కోరారు. ఈ చర్యల ద్వారా దేశంలోని వెనుకబడిన వర్గాల జనాభా వాస్తవికతను సమర్థవంతంగా నమోదు చేసి, భవిష్యత్ విధాన నిర్ణయాలకు ఉపయోగపడే శాస్త్రీయ డేటాను అందుబాటులోకి తీసుకురావచ్చని పేర్కొన్నారు.

# డా. ఎంసీఆర్ టిమ్స్ ప్రారంభోత్సవ ఏర్పాట్లపై మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష

- **నేడే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా డా. ఎంసీఆర్ టిమ్స్ ప్రారంభం**
- **ప్రారంభోత్సవ కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి ఆదేశం**



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 16:**

సనత్‌నగర్‌లో నిర్మించిన డాక్టర్ మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (డా. ఎంసీఆర్ టిమ్స్) ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదివారం పరిశీలించారు. సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు డా. ఎంసీఆర్ టిమ్స్‌ను ప్రారంభించనున్న నేపథ్యంలో హాస్పిటల్ ప్రాంగణంలో జరుగుతున్న ఏర్పాట్లను మంత్రి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం ఆరోగ్యశాఖ, పోలీస్, జీహెచ్ఎంసీ, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ, సమాచార పౌర సంబంధాల శాఖ, ట్రాఫిక్ పోలీస్ తదితర శాఖల ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు.ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యే ముఖ్యమంత్రి, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, వైద్యులు, మీడియా ప్రతినిధులు, ప్రజలు, ఇతర అతిథులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు సమన్వయంతో పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.కార్యక్రమ వేదిక, ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాలు, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, సెక్యూరిటీ, ప్రజల రాకపోకలు, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరా తదితర అంశాలపై మంత్రి అధికారులతో సమీక్షించారు.ప్రారంభోత్సవ కార్యక్రమం నేపథ్యంలో ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు కార్యాచరణ రూపొందించాలని ట్రాఫిక్ పోలీసులను మంత్రి ఆదేశించారు. వాహనాల పార్కింగ్, అతిథులు, ప్రజాప్రతినిధుల రాకపోకలకు సంబంధించి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు.భద్రతా ఏర్పాట్లలో ఎలాంటి లోపాలకు తావు లేకుండా పోలీస్, ఇతర శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు. కార్యక్రమ ప్రాంగణంలో ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు, బందోబస్తు, క్రౌడ్ మేనేజ్‌మెంట్, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే వ్యవస్థలను ముందుగానే పరిశీలించాలని సూచించారు.అదేవిధంగా హాస్పిటల్ పరిసరాల్లో పారిశుధ్యం, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, తాగునీరు, విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు."డా. ఎంసీఆర్ టిమ్స్ ప్రారంభోత్సవం తెలంగాణ ప్రభుత్వ వైద్యరంగంలో ఒక ముఖ్యమైన కార్యక్రమం. ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా జరిగే ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి. కార్యక్రమానికి హాజరయ్యే ప్రతి ఒక్కరికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి" అని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తు, కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, డా. ఎంసీఆర్ టిమ్స్ డైరెక్టర్ డాక్టర్ నరేంద్ర కుమార్, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్, ఐ&పీఆర్ కమిషనర్ ముకుంద రెడ్డి, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ ఎండీ అశోక్ రెడ్డి, అదనపు డీసీపీ (ట్రాఫిక్) వేణుగోపాల్ రెడ్డి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నేడు డాక్టర్ ఎంసిఆర్ టిమ్స్ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ రంగంలో ఒకే దశలో నిర్మించిన అతిపెద్ద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా ఇది ప్రత్యేకతను సంతరించుకుంది. 22.6 ఎకరాల విస్తీర్ణంలో, 11.70 లక్షల చదరపు అడుగుల నిర్మిత విస్తీర్ణంతో ఈ సమగ్ర వైద్య సముదాయాన్ని అభివృద్ధి చేశారు. క్లాసిక్ ఆర్కిటెక్చర్‌తో నాలుగు బ్లాకులుగా నిర్మించిన టిమ్స్ 75 శాతం నీటి పొదుపుతో ఐజీబీసీ గోల్డ్ రేటింగ్ సాధించింది. ఆరు కీలక విభాగాల్లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గా దీన్ని తీర్చి దిద్దారు. ఈ ఆసుపత్రిలో రోగులకు సమగ్ర వైద్య సేవలు అందనున్నాయి. ఏఐ ఆధారిత న్యూమాటిక్ ట్యూబ్ వ్యవస్థను దేశంలోనే తొలిసారిగా ప్రభుత్వ రంగంలో నిర్మితమైన టిమ్స్ లో ఏర్పాటు చేయటం విశేషం. ఈ వ్యవస్థ ద్వారా రోగుల నుంచి పరీక్షలు చేసేందుకు సేకరించిన నమూనాలు ఒకటి నుంచి రెండు నిమిషాల్లోనే సంబంధిత పరీక్షా కేంద్రాలకు చేరతాయి.

**ఒకే మాస్టర్‌ప్లాన్‌తో.. పూర్తి స్థాయి వైద్య సముదాయం**

సాధారణంగా ప్రభుత్వ ఆస్పత్రుల అభివృద్ధి దశలవారీగా సంవత్సరాలపాటు కొనసాగుతుంటుంది. అందుకు భిన్నంగా టిమ్స్ సనత్‌నగర్‌ను ఒకే దశలో, ఒకే మాస్టర్‌ప్లాన్ కింద సంపూర్ణ సూపర్ స్పెషాలిటీ వైద్య సముదాయంగా ప్రభుత్వం తీర్చిదిద్దింది. ఆస్పత్రిలో మొత్తం 1,082 పడకలు, అందులో 300 ఐసీయూ పడకలు ఉన్నాయి. మొత్తం పడకల్లో దాదాపు 30 శాతం ఐసీయూలకు కేటాయించడం ద్వారా అత్యవసర, క్లిష్ట వైద్య సేవలకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇచ్చింది.ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం ఈపీసీ విధానంలో నిర్మించే బాధ్యతను మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎంఈఐఎల్)కు అప్పగించింది. సివిల్ నిర్మాణాలు, మెకానికల్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్ (ఎంఈపీ) వ్యవస్థలతోపాటు ఆధునిక వైద్య పరికరాలు, సాంకేతిక సదుపాయాలను ఎంఈఐఎల్ సమకూర్చింది.

**నాలుగు బ్లాకులు.. సమగ్ర వైద్య సేవలు**

ఆస్పత్రిని నాలుగు ప్రధాన బ్లాకులుగా ప్రభుత్వం నిర్మించింది. మొత్తం 31 మేజర్, 6 మైనర్ ఆపరేషన్ థియేటర్లు ఇందులో ఉన్నాయి. డయాగ్నస్టిక్స్ విభాగంలో 17 పాథాలజీ ల్యాబ్‌లు, 12 మైక్రోబయాలజీ ల్యాబ్‌లు, 10 బయోకెమిస్ట్రీ ల్యాబ్‌లు, 5 ప్రత్యేక ల్యాబ్‌లు ఉన్నాయి.బ్లాక్–ఏలో అత్యవసర సేవలు, 15 ఆపరేషన్ థియేటర్లు, 30 ఐసీయూ బెడ్లు, సెంట్రల్ స్టెరైల్ సర్వీస్ విభాగం ఉన్నాయి.బ్లాక్–బీలో ఓపీ రిజిస్ట్రేషన్, సెంట్రల్ ఫార్మసీ, కార్డియాక్ ఆపరేషన్ థియేటర్, లీనాక్ ఆధారిత న్యూక్లియర్ మెడిసిన్ విభాగం, రెండు క్యాథ్‌ల్యాబ్‌లు ఏర్పాటు చేశారు.బ్లాక్–సీలో రేడియాలజీ, పాథాలజీ ల్యాబ్‌లు, సాధారణ, ప్రైవేట్ వార్డులు, వీఐపీ సూట్లు ఉన్నాయి.బ్లాక్–డీలో పరిపాలన, విద్యా విభాగాలతోపాటు 200 మంది కూర్చునే ఆడిటోరియం ఉంది.

**నిమిషాల్లోనే రక్త నమూనాలు.. ఏఐ ఆధారిత పైప్ వ్యవస్థ**

టిమ్స్ సనత్‌నగర్‌లో అత్యంత ప్రత్యేకమైన సాంకేతిక సదుపాయాల్లో ఏఐ ఆధారిత న్యూమాటిక్ ట్యూబ్ వ్యవస్థ ఒకటి. ప్రభుత్వ ఆస్పత్రుల్లో దేశంలోనే తొలిసారిగా ఈ తరహా వ్యవస్థను టిమ్స్ సనత్ నగర్ లో ఏర్పాటు చేశారు. సీల్డ్ ట్యూబ్‌లు, గాలి ఒత్తిడితో రక్త నమూనాలు, మందులు, వైద్య నివేదికలు, అత్యవసర వినియోగ వస్తువులను వార్డులు, అత్యవసర విభాగం, ల్యాబ్‌లు, ఫార్మసీ, బ్లడ్ బ్యాంక్‌ల మధ్య కేవలం 1–2 నిమిషాల్లో ఈ విధానం ద్వారా తరలించవచ్చు. దీంతో పరీక్షల ఫలితాల కోసం పట్టే సమయం తగ్గడంతోపాటు కలుషితమయ్యే ప్రమాదం కూడా తగ్గుతుంది.

**ఆరు కీలక విభాగాల్లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్**

అవయవ మార్పిడి, కార్డియాక్ సైన్సెస్, ఆంకాలజీ, న్యూరోసైన్సెస్, నెఫ్రాలజీ, ట్రామా కేర్ వంటి ఆరు ప్రధాన రంగాల్లో టిమ్స్‌ను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా ప్రభుత్వం తీర్చిదిద్దింది. కిడ్నీ, కాలేయం, గుండె, బహుళ అవయవ మార్పిడి సేవలకు ఇక్కడ అవకాశం ఉంది. ఆధునిక కార్డియోథొరాసిక్ శస్త్రచికిత్సలు, లీనాక్ ఆధారిత రేడియోథెరపీ, 24 గంటల అత్యవసర వైద్య సేవలు, ఐసీయూ బ్యాకప్‌తో 30 క్లినికల్ విభాగాలు అందుబాటులో ఉన్నాయి.

**అత్యాధునిక స్కానింగ్ సదుపాయాలు**

ఆస్పత్రిలో 3.0 టెస్లా ఎంఆర్ఐ, 128–స్లైస్ సీటీ స్కానర్, అధునాతన మామోగ్రఫీ యూనిట్, 5 ఎక్స్‌రే యంత్రాలు ఏర్పాటు చేశారు. రోగులతో వచ్చే సహాయకుల కోసం జీ+5 అంతస్తుల్లో నిర్మించిన ధర్మశాలలో 200 మందికి వసతి కల్పించేలా సదుపాయాలు ఉన్నాయి. 30 మృతదేహాల సామర్థ్యంతో మార్చురీతో పాటు, కేంద్ర వంటశాల, లాండ్రీ,, వైద్య వాయు (మెడికల్ ఆక్సిజన్) పైప్‌లైన్ వ్యవస్థలకు ప్రత్యేక బ్లాకులు ఇందులో నిర్మించారు.

**75 శాతం నీటి పొదుపు.. ఐజీబీసీ గోల్డ్ రేటింగ్**

టిమ్స్ సనత్‌నగర్ నిర్మాణంలో పర్యావరణహిత సాంకేతికతకు ప్రభుత్వం పెద్దపీట వేసింది. ఈ విధానం ద్వారా 75 శాతం నీరు ఆదా ఐంది . తగిన సామర్థ్యంతో ఎస్టీపీ, ఈటీపీలు ఏర్పాటు చేసి మురుగునీరు, వ్యర్థ ద్రవాలను ఈ ఆసుపత్రిలో శుద్ధి చేయనున్నారు. వర్షపు నీటిని సేకరించి యార్డ్ వాటర్ సంప్‌ల ద్వారా మొక్కలు, గ్రీన్ కారిడార్లకు వినియోగించే విధానం టిమ్స్ సనత్ నగర్ లో అమలుకానుంది. పర్యావరణహిత నిర్మాణం, ఇంధన సామర్థ్య వ్యవస్థల కారణంగా ప్రాజెక్టుకు ఐజీబీసీ గోల్డ్ రేటింగ్ లభించింది.

**35 లక్షల సురక్షిత పని గంటలు**

నిర్మాణ సమయంలో 35 లక్షల సురక్షిత పని గంటలు నమోదు చేసినట్లు ఎంఈఐఎల్ గ్రూప్ తెలిపింది. ప్రమాదాలు చోటుచేసుకోకుండా నిర్మాణాన్ని పూర్తి చేయడం ద్వారా వృత్తిపరమైన ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యం ఇచ్చినట్లు సంస్థ పేర్కొంది.

**ప్రభుత్వ వైద్యరంగంలో కొత్త ప్రమాణం**

హైదరాబాద్ నడిబొడ్డున క్లాసిక్ ఆర్కిటెక్చర్‌తో కాంక్రీట్ నిర్మాణంగా రూపుదిద్దుకున్న టిమ్స్ సనత్‌నగర్ ప్రభుత్వ వైద్యరంగంలో భారీ స్థాయి మౌలిక వసతులు, అత్యాధునిక సాంకేతికత, పర్యావరణ పరిరక్షణ, భద్రతను సమన్వయం చేసిన ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుగా నిలిచింది.సామాన్య ప్రజలకు కార్పొరేట్ ఆస్పత్రుల్లో లభించే స్థాయి అధునాతన వైద్య సేవలను ప్రభుత్వ వ్యవస్థలోనే అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యానికి ఈ ఆస్పత్రి ప్రతీకగా నిలవనుంది. ప్రభుత్వ ఆస్పత్రులు కూడా ప్రైవేటు కార్పొరేట్ వైద్య సంస్థలకు దీటైన స్థాయిలో ఆధునిక, సూపర్ స్పెషాలిటీ సేవలు అందించగలవని ఈ ప్రాజెక్టు చాటిచెబుతోందని వైద్య రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# మేడారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలిసిన బుచ్చమ్మ...



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మేడారం లో రాఖీ కట్టిన మంత్రి సీతక్క.



మేడారం లో స్వయం సహాయక సంఘాల మహిళలు,భక్తులతో సీఎం రేవంత్ రెడ్డి





ములుగులో గట్టమ్మ ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన పైలాన్ ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్.

ములుగులో కొత్త కలెక్టరేట్ సముదాయాన్ని ప్రారంభించిన సీఎం, మంత్రులు.


కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం



మేడారం లో సమ్మక్క సారలమ్మ గద్దెలను దర్శించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కార్యక్రమం లో పాల్గొన్న పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,సీతక్క,అడ్లూరి లక్ష్మణ్,ఎంపీ లు వేం నరేందర్ రెడ్డి బిచ్చుంద నుంచి మేడారం చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,ఎంపీ వేం నరేందర్ రెడ్డి,

కడియం కావ్య,బలరాం నాయక్,విప్ రామచంద్ర నాయక్,ఎంఎల్ ఏ లు కడియం శ్రీహరి,గండ్ర సత్యనారాయణ రావు, నాయని రాజేందర్ రెడ్డి,కోరం కనకయ్య,పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు,జారే ఆదినారాయణ,మురళి నాయక్.





సమ్మక్క సారలమ్మ లకు నిలువెత్తు బంగారం సమర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు..







# నేషనల్ సెక్యూరిటీ గార్డ్ (ఎన్ఎస్ జీ) విన్యాసాలు అదరహో...

## ఇబ్రహీంపట్నంలోని ఎన్ఎస్ జీ రీజనల్ హబ్ ను సందర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

- **ఉగ్రవాద దాడులు, బాంబు పేలుళ్లు, అత్యవస పరిస్థితుల్లో ఎన్ఎస్ జీ గార్డ్స్ సేవలను తిలకించిన బండి సంజయ్**
- **ఎన్ఎస్ జీ కమాండోల ప్రదర్శనను అద్భుతమంటూ అభినందించిన కేంద్ర మంత్రి**
- **మారుతున్న భద్రతా సవాళ్లను అధిగమిస్తూ కమాండోలు అందిస్తున్న సేవలు భేష్ అని వెల్లడి**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 16:**

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదివారం రోజున మధ్యాహ్నం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని నేషనల్ సెక్యూరిటీ గార్డ్ (ఎన్ఎస్ జీ) 28వ స్పెషల్ కంపోజిట్ గ్రూప్ (SCG) ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ జీ అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. గ్రూప్ యొక్క ఆపరేషనల్ సన్నద్ధత, సామర్థ్యాలు, ప్రత్యేక నైపుణ్యాల గురించి అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉగ్రవాద దాడులు, బాంబు పేలుళ్ల సమయాల్లో ఎన్ఎస్ జీ సేవలపై రిహార్సల్స్ ప్రదర్శించారు. ఎన్ఎస్ జీ సిబ్బంది చేసిన విన్యాసాలు అబ్బురపరిచాయి. ఆపద సమయాల్లో గదుల్లోకి ప్రవేశించి ఆపరేషన్ నిర్వహించే విధానాలను (Room Intervention Techniques), K9 శునకాల దాడి (Assault Dogs) ప్రత్యేక నైపుణ్యాల విన్యాసాలను ఎన్ఎస్ జీ గార్డ్స్ ప్రదర్శించారు. ప్రత్యేక ఆయుధాలు, పరికరాలను ప్రదర్శించారు. వీటి ద్వారా ఎన్ఎస్ జీలో ఉన్న ఆధునిక సామర్థ్యాలు, ఎలాంటి పరిస్థితుల్లోనైనా ఆపరేషన్‌కు సిద్ధంగా ఉండే సామర్థ్యం స్పష్టమైంది. ఎన్ ఎజ్ జీ కమాండోల అద్భుత ప్రదర్శన, వృత్తి నైపుణ్యం, అప్రమత్తత, సన్నద్ధతతోపాటు దేశ సేవ పట్ల అంకితభావాన్ని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రత్యేకంగా అభినందించారు.

మారుతున్న భద్రతా సవాళ్లను ఎదుర్కొనేందుకు ఎన్ఎస్ జీ అత్యున్నత స్థాయి ఆపరేషనల్ సిద్ధతను కొనసాగిస్తుండటం హర్షణీయమని పేర్కొన్నారు.ముంబై 26/11 దాడుల తరువాత దేశంలో వివిధ ప్రాంతాల్లో NSG Regional Hubs ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా ఇబ్రహీంపట్నంలో ఏర్పాటు చేసిన ఎన్ఎస్ జీ ప్రాంతీయ కేంద్రం ట్రైనింగ్ సెంటర్లో కౌంటర్ టెర్రరిజం, బాంబ్ డిస్పోజల్, కౌంటర్ ఐఈడీ వంటి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కేంద్రంలో ఆపరేషనల్, శిక్షణ మౌలిక వసతులతో కూడిన ఎన్ఎస్ జీ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రంలో కమాండో బ్యారెక్స్, ఆఫీసర్స్ మెస్, పార్కింగ్ సదుపాయాలు, ఇతర భవనాలు, నిర్వహణ మౌలిక వసతులు, ప్రత్యేక శిక్షణ/ఫైరింగ్ సదుపాయాలున్నాయి. తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో ఈ ఇబ్రహీంపట్నం కేంద్రంగా అత్యవసర సేవలు అందించనున్నారు.











Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com